సాయిబాబా జీవిత చరిత్రము

ముప్పది ఏడవ అధ్యాయము

తొలిపలుకులు

శ్రీ సాయి జీవితము మిగుల పావనమయినది. వారి నిత్యకృత్యములు ధన్యములు. వారి పద్ధతులు, చర్యలు వర్ణింపనలవికానివి. కొన్ని సమయములందు వారు బ్రహ్మానందముతో మైమరచెడివారు. మరికొన్ని సమయములందాత్మజ్ఞానముతో తృప్తి పొందెడివాడు. ఒక్కొక్కప్పుడన్ని పనులను నెరవేర్చుచు ఎట్టి సంబంధము లేనట్లుండెడివారు. ఒక్కొక్కప్పుడేమియు చేయనట్లు గన్పించినప్పటికి వారు సోమరిగాని, నిద్రితులుగా గాని, కనిపించెడువారు.

వారు సముద్రము వలె శాంతముగా తొణకక యుండినట్లు కనిపించినను వారి గాంభీర్యము, లోతు కానరానివి. వర్ణనాతీతమయిన వారి నైజము తల్లులవలె చూచుకొనెడివారు. వారి శాశ్వతాస్ఖలిత బ్రహ్మచర్యము అందరెరిగినది. వారి సాంగత్యమున మనకు కలిగిన జ్ఞానము మనము మరణించు వరకు నిలుచుగాక!

ఎల్లప్పుడు హృదయపూర్వకమగు భక్తితో వారి పాదములకు సేవ చేసెదముగాక. వారిని సకల జీవకోటి యందు చూచెదము గాక! వారి నామము నెల్లప్పుడు ప్రేమించెదముగాక.

వేదాంత సంబధమైన దీర్ఘోపన్యాసము చేసిన పిమ్మట హేమాండ్‌పంతు చావడి యుత్సవమును వర్ణించుటకు మొదలిడెను.

చావడి ఉత్సవము

బాబా శయనశాల ఇదివరకే వర్ణించితిని. వారు ఒకనాడు మసీదులోను, ఇంకొకనాడు శయనశాల వరకె ` నిద్రించుచుండిరి. మసీదుకు దగ్గరలోనే చావడి రెండు గదులతో నుండెడిది. బాబా మహా సమాధి చెందువరకు ఒక రోజు మసీదులో, ఇంకోరోజు చావడిలో నిద్రించుచుండిరి. 1909 డిసెంబరు 10వ తేదీ నుండి చావడిలో ` భక్తులు పూజా హారతులు జరుపమొదలిడిరి.

వారి కటాక్షముచే దీనినే యిప్పుడు వర్ణింతుము. చావడిలో నిద్రించు సమయమురాగా భక్తులు మసీదులో గుమి ౨కూడి కొంతసేపు మండపములో భజన చేసెడివారు. భజన బృందము వెనుక రథము, కుడివైపు తులసీ బృందావనమును, ముందర బాబా - వీని మధ్య భజన జరుగుచుండెను. భజన యందు ప్రీతిగల పురుషులు, స్త్రీలు సరియైన కాలమునకు వచ్చుచుండిరి.

కొందరు తాళములు, చిరతలు, మృదంగము, కంజిరా. మద్దెలలు పట్టుకొని భజన చేయుచుండెడివారు. సూదంటురాయివలె సాయిబాబా భక్తులందరిని తమ వద్దకు ఈడ్చుకొనెడివారు. బయట బహిరంగ స్థలములో కొందరు దివిటీలు సరిచేయుచుండిరి. కొందరు పల్లకి నలంకరించుచుండిరి. కొందరు బెత్తములను చేత ధరించి 'శ్రీ

సాయినాథ మహరాజ్ కీ జయ్' యని కేకలు వేయుచుండిరి.

మసీదు మూలలు తోరణములతో నలంకరించుచుండిరి. మసీదు చుట్టూ దీపముల వరుసలు కాంతిని వెదజల్లుచుండెను. అప్పుడు తాత్యా పాటీలు కొంతమందిని వెంటబెట్టుకొని వచ్చి బాబాను మామా యని పిలిచెడివారు. నిజముగ వారి బాంధవ్యము మిక్కిలి సన్నిహితమైనది.

బాబా శరీరము పై మామూలు కఫనీ వేసికొని చంకలో సటకా పెట్టుకొని, చిలువును, పొగాకును తీసికొని పైన ఉత్తరీయము వేసుకొని, బయలుదేరుటకు సిద్ధపడుచుండిరి. పిమ్మట తాత్యా జలతారు శెల్లాను బాబా ఒడలిపై వె ేసెడివాడరు. అటు పిమ్మట బాబా తన కుడి చేతితో మండుచున్న దీపము నార్పి, చావడికి బయలుదేరెడివారు.

అన్ని వాయిద్యములు మ్రోగెడివి; మాతాబా మందు సామానులనేక రంగులు ప్రదర్శించుచు కాలెడివి. పురుషులు, స్త్రీలు బాబా నామము పాడుచు మృదంగము వీణల సహాయముతో భజన చేయుచు ఉత్సవములో ె నడచుచుండిరి. కొందరు సంతసముతో నాట్యమాడుచుండిరి. కొందరు జెండాలను చేతబట్టుకొనుచుండిరి.

బాబా మసీదు మెట్లపైకి భాల్దారులు 'శ్రీ సాయినాథ్ మహారాజ్ కీ జయ్' అని కేకలు పెట్టుచుండిరి. బాబా కిరుప్రక్కల చామరులు మొదలగునవి పట్టుకొని విసురుచుండిరి. మార్గమంతయు అడుగులకు మడుగులు పరచెడువారు. వానిపై బాబా భక్తుల కేలూతతో నడచెడువాడు.

తాత్యా యెడమచేతిని మహాళ్సాపతి కుడిచేతిని, బాపు సాహెబు జోగ్ శిరస్సుపై ఛత్రమును పట్టుకొనెడివారు. ఈ ప్రకారముగా బాబా చావడికి పయనమగుచుండెను. బాగుగాను, పూర్తిగాను నలంకరించిన ఎఱ్ఱ గుఱ్ఱము శ్యామాకర్ణ దారి తీయుచుండెను. దాని వెనుక పాడెడువారు, భజన చేయువారు. వాయిద్య నామ స్మరణతోను ఆకాశము బద్దలగునటుల మారుమ్రోగుచుండెను. ఈ మాదిరిగ శోభయాత్ర మసీదు మూల చేరుసరికి ఉత్సవములో పాల్గొను వారందరు ఆనందించుచుండిరి.

ఈ మూలకు వచ్చుసరికి బాబా చావడి వైపు ముఖము పెట్టి నిలచి యొక విచిత్రమైన ప్రకాశముతో వెలిగెడివారు. వారి ముఖము ఉదయ సంధ్యవలె లేదా బాలభానుని వలె ప్రకాశించుచుండెను. అచట బాబా ఉత్తరమువైపు ముఖమువైపు కేంద్రీకరించబెట్టి కేంద్రికరించిన మనస్సుతో నిలిచెడివారు. వారెవరినో పిలుచునటుల గనిపించెడిది.

సమస్త వాయిద్యములు మ్రోగించుచున్నప్పుడు బాబా తన కుడిచేతిని క్రిందకు మీదకు ఆడించెడివారు. అట్టి సమయమున కాకా సాహెబు దీక్షిత్ ముందుకు వచ్చి, ఒక వెండిపళ్ళెములో పువ్వులు, గులాల్ పొడిని దీసికొని బాబా పై పెక్కుసార్లు చల్లుచుండిరి. అట్టి సమయమందు సంగీత వాయిద్యములు వాని శక్తి కొలది ధ్వనించుచుండెను.

బాబా ముఖము స్థిరమైన ద్విగుణీకృత ప్రకాశమును మనసారా గ్రోలుచుండిరి. ఆ దృశ్యమును ఆ శోభను వర్ణించుటకు మాటలు చాలవు. ఒక్కొక్కప్పుడానందమును భరించలేక మహాళ్సాపతి దేవత ఆవేశించిన వానివలె

నృత్యము చేయువాడు. చేతిలో లాంతరు పట్టుకొని తాత్యా పాటీలు బాబాకు ఎడమ ప్రక్క నడుచుచుండెను.

భక్త మహాళ్సాపతి కుడివైపు నడచుచు బాబా శెల్లా అంచును పట్టుకొనెడివారు. ఆ ఉత్సవమెంతో రమణీయముగా నుండెడిది. వారి భక్తి చెప్పనలవికానిది. ఈ పల్లకీ ఉత్సవమును చూచుటకు పురుషులు, స్త్రీలు, ధనికులు, ే ఎదవారు గుమిగూడు చుండిరి. బాబా నెమ్మదిగా నడచుచుండెను. వాతావరణమంతయు ఆనందపూరితమై యుండగా శోభాయాత్ర చావడి చేరుచుండెను.

ఆ దృశ్యము, ఆ కాలము గడచిపోయినవి. ప్రస్తుతముగాని, ఇక ముందుగాని ఆ దృశ్యమును కనలేము. ఐనను ఆ దృశ్యమును జ్ఞప్తికి దెచ్చుకొని భావన చేసినచో మనస్సుకు శాంతి, తృప్తి కలుగును.

చావడి బాగుగా నలంకరించుచుండిరి. దానిని తెల్లని పై కప్పుతోను, నిలువుటద్దము లతోను, అనేక రంగుల దీపములతోను వ్రేలాడగట్టిన గాజు బుడ్డీలతోను అలంకరించుచుండిరి. చావడి చేరగానే తాత్యా ముందు ప్రవేశించి ఒక ఆసనము వేసి బాలీసును వేయి విధముల పూజించుచుండిరి. బాబా తలపై

తురాయి కిరీటమును బెట్టి, పువ్వుల మాలలు వేసి, మెడలో నగలు వేయుచుండిరి.

ముఖమునకు కస్తూరి నామమును, మధ్యను బొట్టును పెట్టి మనస్ఫూర్తిగా బాబా వైపు హృదయానందకరముగా జూచెడివారు. తలపై కిరీటము అప్పుడప్పుడు తీయుచుండెడివారు. బాబా పరియంతరగమును గ్రహించి వారి కొ ిరికలకు లొంగి యుండెడివారు. వారు చేయుదానికి అభ్యంతర పెట్టువారు కారు. ఈ అలంకారముతో బాబా వి ఎక్కిలి సుందరముగా గనుపించుచుండిరి.

నానాసాహెబు నిమోంకర్ గిర్రున తిరుగు కుచ్చుల ఛత్రమును పట్టుకొనుచుండెను. బాబా సాహెబు జోగ్ యొక వెండి పళ్ళెములో బాబా పాదములు కడిగి, అర్ఘ్యపాద్యములనర్పించి చేతులకు గంధము పూసి, తాంబూలము నిచ్చుచుండెను. బాబా గద్దెపై కూర్చొనియుండగా తాత్యా మొదలగు భక్తులు వారి పాదములకు నమస్కరించుచుండిరి.

బాలీసుపై ఆనుకొని బాబా కూర్చుని యుండగా భక్తులు ఇరువైపుల చామరములతోను, విసన కఱ్ఱలతోను వి సురుచుండిరి. అప్పుడు శ్యామా చిలుమును తయారుచేసి, తాత్యాకు ఇవ్వగా నతడొక పీల్చు పీల్చి బాబాకిచ్చుచుండెను. బాబా పీల్చిన పిమ్మట భక్త మహాళ్సాకు ఇచ్చెడువారు. తదుపరి ఇతరులకు లభించు చుండెను.

జడమగు చిలుము ధన్యమైనది. మొట్టమొదట అది యనేక తపః పరీక్షల కాగవలసివచ్చెను. కుమ్మరులు దానిని త్రొక్కుట, ఎండలో ఆరబెట్టుట, నిప్పులో కాల్చుట వంటివి సహించి తుదకు అది బాబా ముద్దుకు హస్త స్పర్శకు నోచుకున్నది. ఆ ఉత్సవము పూర్తి అయిన పిమ్మట భక్తులు పూలదండలను బాబా మెడలో వేసెడి వారు.

వాసన చూచుటకు పువ్వులు గుత్తులను చేతికిచ్చేవారు. బాబా నిర్వ్యామోహము అభిమాన రాహిత్యముల

కవతారగమగుటచే ఆ అలంకరణములను గాని మరియాదలను గాని లెక్క పెట్టువారు కారు. భక్తులందు గల అనురాగముచే, వారి సంతుష్టి కొరకు వారి ఇష్టానుసారము చేయుటకు ఒప్పుకొనుచుండెను. ఆఖరుకు బాపూ సాహెబ్ జోగ్ సర్వ లాంఛనములతో హారతినిచ్చువాడు.

హారతి సమయమున బాజా భజంత్రీమేళములు స్వేచ్ఛగా వాయించువారు. హారతి ముగిసిన పిమ్మట భక్తులు ఆశీర్వాదములను పొంది బాబాకు నమస్కారించి ఒకరి తరువాత ఒకరు తమతమ ఇండ్లకు పోవుచుండిరి.

చిలువు, అత్తరు, పన్నీరు సమర్పించిన పిమ్మట తాత్యా యింటికి లేవగా, బాబా ప్రేమతో నాతనితో నిట్లనును. " నన్ను కాపాడుము . నీకిష్టమున్నచో వెళ్ళుము గాని రాత్రి ఒకసారి వచ్చి నా గూర్చి కనుగొనుచుండుము".

అట్లనే చేయుదననుచు తాత్యా చావడి విడచి గృహమునకు పోవుచుండెను. బాబా తన పరుపును తానె అమర్చుకొనువారు. 50, 60 దుప్పట్లను ఒక దానిపై నింకొకటి వేసి దానిపై నిద్రించువారు.

మనము కూడా ఇప్పుడు విశ్రమించెదము. ఈ అధ్యాయమును ముగించక ముందు భక్తులకొక మనవి. ప్రతి రోజు రాత్రి నిద్రించుటకు ముందు సాయిబాబా వారి చావడి యుత్సవమును జ్ఞప్తికి దెచ్చుకొనవలెను.

ఓం నమో శ్రీ సాయి నాధాయ

శాంతి: శాంతి: శాంతి:

ముప్పది యేడవ అధ్యాయము సంపూర్ణము.

సాయిబాబా జీవిత చరిత్రము
ముప్పది ఎనిమిద అధ్యాయము

తొలిపలుకులు

ఓ సద్గురు సాయీ! నీవు పావన మూర్తివి; ప్రపంచమంతటికీ ఆనందము కలుగజేసితివి, భక్తులకు మేలు కలుగజేసితివి. నీ పాదముల నాశ్రయించిన వారి బాధలను తొలగించితివి. నిన్ను శరణుజొచ్చిన వారిని ఉదార స్వభావుడగుటచే వారిని పోషించి రక్షించెదవు.

నీ భక్తుల కోరికల నెరవేర్చుటకు, వారికి మేలు చేయుట కొరకు నీవవతరించెదవు. పవిత్రాత్మయను ద్రవమును బ్రహ్మమనెడి అచ్చులో పోయగా దాని నుండి యోగులలో నలంకారమగు సాయి వెడలెను. ఈ సాయి ఆత్మారాముడే. స్వచ్ఛమైన దైవికానందమునకు వారు పుట్టినిల్లు. జీవితేచ్ఛలన్నియు పొందినవారై, వారు భక్తులను నిష్కాములను జేసి విముక్తులను జేసిరి.

బాబా వంట పాత్ర

యుగయుగములకు శాస్త్రములు వేర్వేరు సాధనములను ఏర్పాటు చేసియున్నవి. కృత యుగములో తపస్సు, త్రేతాయుగములో జ్ఞానము, ద్వాపరయుగములో యజ్ఞము, కలియుగములో దానము చేయవలెనని శాస్త్రములు ఘోషించుచున్నవి. దానములన్నింటిలోకి అన్నదానమే శ్రేష్ఠమైనది. మధ్యాహ్నము 12 గంటలకు భోజనము దొరకనిచో మనము చాలా బాధపడెదము. అట్టి పరిస్థితులలో నితర జీవులు కూడ అట్లే బాధపడును. ఈ విషయము తెలిసి ఎవరయితే బీదలకు, ఆకలితో నున్న వారికి భోజనము పెట్టెదరో వారే గొప్ప దాతలు.

తైత్తరీయోపనిషత్తు ఇట్లు చెప్పుచున్నది " ఆహారమే పరబ్రహ్మ స్వరూపము, ఆహారము నుండియే సమస్త జీవులు ఉద్భవించినవి. చచ్చిన పిమ్మటనవి తిరిగి ఆహారములో ప్రవేశించును".

మిట్ట మధ్యాహ్నము మన యింటికెవరైనా అతిధి వచ్చినచో, వారి నాహ్వానించి భోజనము పెట్టుట మన విధి. ఇతర దానములు అనగా ధనము, బట్టలు మొదలగు యిచ్చుచునప్పుడు కొంత విచక్షణ కావలెను. కాని ఆహార విషయములో నట్టి ఆలోచన యనవసరము.

మన యింటికి మిట్ట మధ్యాహ్న మెవరు వచ్చినను వారికి మొట్టమొదట భోజనం పెట్టవలెను. కుంటి, గ్రుడ్డి, రోగిష్ఠులు వచ్చినచో వారికి మొట్టమొట భోజనము పెట్టిన పిమ్మట ఆరోగ్యవంతులకు, అటుపిమ్మట మన బంధువులకు పెట్టవలెను. మంచిగా ఉన్నవారికి భోజనము పెట్టుటకంటే రోగులకు, చేతకానివారికి పెట్టుట ఎంతో శ్రేయస్కరము.

అన్నదానము లేకున్నచో నితర దానములు ప్రకాశించవు. ఎట్లన చంద్రుడు లేని నక్షత్రము వలె, పతకము లేని కంఠహారమువలె, పింఛము లేని కిరీటము వలె, కమలము లేని చెఱువువలె, భక్తి లేని భజన వలె, కుంకుమ

బొట్టులేని పుణ్యస్త్రీ వలె, బొంగురు కంఠము గలవాని పాటవలె, ఉప్పులేని మజ్జిగ వలె రుచించవు.

అన్ని వ్యంజనములకంటే పప్పుచారు ఎట్లు ఎక్కువో అట్లే పుణ్యములలో అన్నదానమెక్కువ.

బాబా ఆహారము నెట్లు తయారుచేసి పంచి పెట్టుచుండెనో చూచెదము.

బాబా కొరకు చాలా తక్కువ భోజనము కావలసియుండెను. అదియు కొన్ని ఇండ్లనుండి భిక్షాటనము చేసి తెచ్చుకొనెడివారని ఇదివరకే తెలిసికొంటిమి. ఏనాడైనా అందరికి భోజనము పెట్టవలెనని బాబా నిశ్చయించుకొన్నచో మొదటి నుండి చివరివరకు కావలసిన ఏర్పాటులన్నియు వారే స్వయముగా చేసికొనెడి వారు.

ఈ విషయమై ఇతరులపై ఆధారపడలేదు. ఎవరికిని బాధ కలుగజేయలేదు. మొట్టమొదట బజారుకు వెళ్ళి ధ్యానము, పిండి, మసాలా దినసులు మొదలుగునవి అన్నియు నగదు ఇచ్చి కొనెడివారు. వారే విసురుచుండెడి వారు. మసీదు ముందున్న ఖాళీ స్థలములో మధ్యన పొయ్యిపెట్టి దానిపై పెద్ద వంట పాత్రలో కొలత ప్రకారము నీళ్ళు పోసి పెట్టెడివారు.

వారికి పెద్ద వంటపాత్రలు రెండు గలవు. ఒకటి పెద్దది, వందమందికి సరిపోవునది. రెండవది చిన్నది, 50 మందికి మాత్రము సరిపోవునది. ఒక్కొక్కప్పుడు చక్కెర పొంగలి వండేవారు. మరొకప్పుడు మాంసపు పలావ్ వండెడి వారు. ఒక్కొప్పుడు పప్పుచారు ఉడుకుతున్నప్పుడు గోధుమ పిండి బిళ్ళలు నందులోనికి వదిలేవారు.

మసాలా వస్తువులను చక్కగా నూరి దానిని వంటపాత్రలో వేసేవారు. పదార్థములు చాల రుచిగా నుండుటకెంత శ్రమ తీసికొనవలెనో అంత శ్రమను పడుచుండెడివారు. అప్పుడప్పుడు అంబలి వండెడివారు. అనగా జొన్న పిండిని నీళ్ళలో నుడకబెట్టి దానిని మజ్జిగలో కలుపుచుండెడివారు. భోజన పదార్థములతో ఈ అంబలిని కూడ అందరికి కొంచెము కొంచెముగా పెట్టెడివారు.

అన్నము సరిగా నుడికినదో లేదోయని పరీక్షించుటకు బాబా తన కఫనీ పైకెత్తి నిర్భయముగా మరుగుచున్న డెగిసాలో బెట్టి కలుపుచుండెడి వారు. వారి ముఖమునందు భయచిహ్నములు గాని చేయి కాలునట్లు గాని కనిపించెడిదికాదు. వంట పాత్ర పూర్తిగా కాగానే, బాబా ఆ పాత్రలను మసీదులోనికి దెచ్చి, మౌల్వీచే ఆరగింపు పెట్టించేవారు.

మొట్టమొదట కొంత మహాళ్సాపతికి, తాత్యాకు ప్రసాదముగా పంపించిన పిమ్మట మిగతాదానిని బీదవాండ్రకు, దిక్కులేనివారికి సంతృప్తిగా బెట్టుచుండిరి. బాబా స్వయముగా తన చేతులతో తయారుచేసి స్వయముగా వడ్డించగా భోజనము చేసినవారు నిజముగా ఎంతో పుణ్యాత్ములు, యదృష్టవంతులయి ఉండవలెను.

బాబా తన భక్తులందరికి శాకాహారము మాంసాహార మొకే రీతిగా బెట్టుచుండెయని ఎవరికైన సందేహము కలుగవచ్చును. దీని జవాబు సులభము, సామాన్యమైనది. ఎవరు మాంసాహారులో అట్టివారికే ఆ వంట పాత్రలోనిది పెట్టెడివారు. మాంసాహారులుకాని వారి నా పాత్రను గూడా ముట్టనీయలేదు.

వారి మనసులో దీనిని తినుటకు కోరిక కూడా కలుగ నిచ్చెడివారు కారు. గురువుగారేదైనా యిచ్చి నప్పుడు దాన్ని తినవచ్చునా లేదా యని యోచించు శిష్యుడు నరకమునకు పోవునను రూఢికలదు. దీనిని శిష్యులు బాగా గ్రహించి నెరవేర్చుచుండిరో లేదో చూచుటకు బాబా యొక్కొక్కప్పుదు పరీక్షించుచుండెడివారు. దీనికొక ఉదాహరణము.

ఒక ఏకాదశినాడు దాదా కేల్కరుకు కొన్ని రూపాయలిచ్చి కొలాబాకు పోయి మాంసమును కొని తెమ్మనెను. ఇతడు సనాతచార పరాయణుడగు బ్రహ్మణుడును, ఆచార వంతుడును. సద్గురుకు ధనము, ధాన్యము, వస్త్రములు మొదలగునవి ఇచ్చుట చాలదనియు, కావలసిన అక్షరాల గురువు ఆజ్ఞను పాటించుటే అనియు గురువు ఆజ్ఞానుసారము నెరవేర్చుటయే అనియు, ఇదియే నిజమైన గురుదక్షిణ యనియు, దీని వల్లనే గురువు సంతుష్టి చెందెదరనియు అతనికి తెలియును.

కనుక దాదా కేల్కరు దుస్తులు ధరించి బజారుకు బయలు దేరెను. కాని బాబా అతనిని వెంటనే పిలిచి తానె ` స్వయముగా పోవలదనియు నింకెవరినైన పంపుమనెను. అతడు పాండువను నౌకరును బంపెను. వాడు బయలుదేరుట జూచి వానిని కూడ వెనుకకు బిలిపించి ఆనాడు మాంసము వండుట మానుకొనిరి. ఇంకొకసారి బాబా దాదా కేల్కరరును బిలిచి పొయ్యి మీదున్న పలావ్ ఉడికినదో లేదో చూడమనెను. కేల్కర్ దానిని పరీక్షించకయే సరిగానున్నదని జవాబిచ్చెను.

అపుడు బాబా " నీవు కండ్లతో దానిని చూడలేదు. నాలుకతో రుచి చూడలేదు, రుచిగా నున్నదని ఎట్లు చెప్పితివి? మూత తీసిచూడుము" అనుచు బాబా అతని చేతిని పట్టుకొని మరుగుచున్న డేగిసాలో పెట్టెను. ఇంకను నిట్లనెను." నీ చేయిని తీయుము. నీ ఆచారము నొక ప్రక్కకు బెట్టి, తెడ్డుతో తీసి, కొంచెము ప్లేటులో వేసి సరిగా ఉడికినది లేనిదీ తెలుసుకొనుము."

తల్లి మనస్సున నిజమైన ప్రేమ జనించునప్పుడు ఆమె తన బిడ్డను గిల్లి ఆ బిడ్డ ఏడ్చునప్పుడు దానిని కౌగిలించి ముద్దుపెట్టుకొనును. అట్లనే బాబా కూడా కన్న తల్లివలె దాదా కేల్కరుకు ఈ విధముగా గిల్లెను. నిజముగా ఏ యోగిగాని, గురువుగాని తన శిష్యునకు నిషేధాహారము తిని చెడిపోమ్మని చెప్పడు.

ఈ వంట పాత్రలో వండుట 1910వ సంవత్సరము వరకు జరిగిన పిమ్మట ఆగిపోయెను. పూర్వము చెప్పిన రీతిగా దాసుగణు బాబా కీర్తిని తన హరి కథల ద్వారా బొంబాయి రాష్ట్రములో వెల్లడి చేసెను. ఆ ప్రాంతము నుండి ప్రజలు తండోపతండాలుగా శిరిడీకి వచ్చుచుండిరి.

కొలది దినములలో శిరిడీ ఒక పుణ్యక్షేత్రమాయెను. భక్తులనేక రకముల యాహారములను బాబా కు నైవేద్యము పెట్టుచుండిరి. వారు తెచ్చిన పదార్థములు ఫకీరులు, బీదలు తినగా నింకను మిగులుచుండెను. నైవేద్యము నెట్లు పంచిపెట్టెడివారో చెప్పుటకు ముందు బాబా కు శిరిడీ లోని దేవాలయము లందును, నందుడు దేవతలయందును గల గౌరవమును చాటెడు నానాసాహెబు చాందోర్కర్ కథ తెలిసికొందము.

నానాసాహేబు దేవాలయమును అగౌరవించుట

ఎవరికి తోచినట్లు వారాలోచించి, ఊహించి బాబా బ్రాహ్మణుడని కొందరు, మహమ్మదీయుడని మరికొందరు చెప్పుచుండిరి. నిజముగా బాబా ఏ జాతికి చెందిన వారు కాదు. వారెప్పుడు పుట్టిరో , ఏ జాతియందు పుట్టిరో, వారి తల్లిదండ్రు లెవరో ఎవరికీ తెలియదు.

కనుక వారు బ్రహ్మణుడుగాని, మహమ్మదీయుడు గాని ఎట్లు కాగలరు?

వారు మహమ్మదీయులయినచో మసీదులో ఎప్పుడు ధునినెట్లు మండనిత్తురు? అచ్చోట తులసీ బృందావన మెట్లుండును? శంఖములూదుటకెట్లు ఒప్పుకొందురు? గంటలను మ్రోయించుటకెట్లు సమ్మతింతురు? సంగీత వాద్యముల నెటుల వాయించనిత్తురు? హిందువుల మత ప్రకారము షోడశోపచార పూజలెటు జరుగనిత్తురు?

వారు మహమ్మదీయులైనచో చెవులకు కుట్లు (రంధ్రము) ఎటులుండును? గ్రామములోని హిందూ దేవాలయములన్నిటిని ఏల మరమ్మత్తు చేయించిరి? బాబా హిందు దేవాలయములను దేవతలను ఏ మాత్రము అగౌరవించినను ఊరకొనెడివారు కారు.

ఒకనాడు నానాసాహెబు చాందోర్కరు తన షడ్డుకుడగు బినివల్లెతో శిరిడీ కి వచ్చెను. బాబా వద్ద కూర్చొని మాట్లాడుచుండగా నానా మీద బాబా హఠాత్తుగా కోపగించి, " నా సహవాసము ఇన్నాళ్ళూ చేసియు నిట్లేల చేసితివి? " అనెను.

నానాసాహెబు మొదట దీనిని గ్రహించక పోయెను. కనుక అదేమిటో వివరించవలసిందిగా ప్రార్థించెను. కొపర్గాంలో దిగి దత్త దర్శనము చేసికొనెడివాడు. కాని ఈ సారి తన బంధువు దత్త భక్తుడయినప్పటికి అతనిని కూడ వెళ్ళనీయక, ఆలస్యమయిపోవునని చెప్పుచు తిన్నగా శిరిడీ కి చేర్చెను.

ఇదంతయు బాబా కు తెలియజేయుచు తాను గోదావరిలో స్నానము చేయునపుడొక ముల్లు పాదములో గ్రుచ్చుకొని తనను చాల బాధపెట్టెనని చెప్పెను. బాబా అదికొంతవరకు ప్రాయశ్చిత్తమే అనుచు ఇకమీదుట జాగ్రత్తయని హెచ్చరించెను.

కాలా (మిశ్రమము)

ఇక నైవేద్యమెటుల పంచిపెట్టెడువారో చూచెదము. హారతి పిమ్మట, భక్తులందరికి ఊదితో తమ ఆశీర్వాదములు ఇచ్చి పంపి వేసిన పిమ్మట, బాబా మసీదులోనికి పోయి నింబారు వైపు వీపు బెట్టి కూర్చొనుచుండిరి.

నైవేద్యము తెచ్చిన భక్తులు పళ్ళెములను మసీదులో పెట్టి బాబా ఆశీర్వాదములకై ఊదీకై కనిపెట్టికొని బయట నిలుచుచుండిరి. అన్ని రకముల ప్రసాదములు బాబాకు వచ్చుచుండెడివి. పూరీలు, బొబ్బట్లు, బాసుంది, సాంజా, పరమాన్నము మొదలగునవన్నియు ఒక్క దానిలో వేసి బాబా ముందుంచు వారు. బాబా దీనిని దేవునకు

సమర్పించి, పావన మొనర్చుచుండెను.

అందులో కొంత భాగము బయటకు కనిపెట్టుకొని యున్నవారికి పంచి తక్కినది బాబాకు అటునిటు రెండు వరుసలలో కూర్చుండిన భక్తులు సంతృప్తిగా తినుచుండిరి. శ్యామా, నానాసాహెబు నిమోంకర్ వడ్డించువారు వచ్చిన వారి సౌకర్యములను వీరు చూచువారు. వారా పని అతి జాగ్రత్తగాను, ఇష్టము గాను చేయుచుండిరి. ప్రతిరేణువు శక్తి గలిగిన యాహారము. అది సదా శుభ్రమైనది. పవిత్రమైనది.

ఒక గిన్నెడు మజ్జిగ

ఒకనాడు హేమాండ్‌పంతు మసీదులో నందరితో కడుపునిండా తినెను. అట్టి సమయమున బాబా అతనికొక గిన్నెడు మజ్జిగ త్రాగుమని యిచ్చెను. అది తెల్లగా చూచుట కింపుగా నుండెను. కాని అతని కడుపులో ఖాళీ లె నట్లుండెను. కొంచెము పీల్చగా అది మిక్కిలి రుచిగా నుండెను.

అతని గుంజాటనము గనిపెట్టి బాబా యతనితో నిట్లనెను " దాని నంతయు త్రాగుము. నీకికమీదట ఇట్టి యవకాశము దొరకదు".

అతడు వెంటనే దానినంతయు త్రాగెను. బాబా పలుకులు సత్యమయ్యెను. ఏలన త్వరలో బాబా సమాధి చెందిరి.

చదువరులారా ! హేమాండ్‌పంతుకు మనము నిజముగా నమస్కరించవలే. అతడు గిన్నెడు మజ్జిగను ప్రసాదముగా త్రాగెను. కాని మనకు కావలసినంత అమృతమును బాబా లీల రూపముగ నిచ్చెను. మనము ఈ అమృతమును గిన్నెలతో త్రాగి సంతుష్టి చెంది ఆనందించెదముగాక.

ఓం నమో శ్రీ సాయి నాథాయ

శాంతి: శాంతి: శాంతి:

ముప్పది ఎనిమిదవ అధ్యాయము సంపూర్ణము

సాయిబాబా జీవిత చరిత్రము

ముప్పది తొమ్మిదవ అధ్యాయము

శిరిడీ పవిత్రమైనది, ద్వారకామాయి గూడా పావనమైనదే. ఏలన శ్రీ సాయి యచటనే నివసించుచు, తిరుగుచు మసలుచు అక్కడనే మహాసమాధి పొందిరి.

శిరిడీ గ్రామ ప్రజలు ధన్యులు. వారి సర్వకార్యములను బాబా నెరవేర్చుచుండెను. వారికొరకే చాల దూరమునుండి యచటకు వచ్చెను. మొదట శిరిడీ చాలా చిన్న గ్రామము. సాయి యచట నివసించుటచే దానికి గొప్ప ప్రాముఖ్యము వచ్చెను.

తుదకది పవిత్రమైన స్థలమయ్యెను. అచట నుండు స్త్రీలు కూడా ధన్యులు. బాబా యందు వారి భక్తి నిస్సంశయముగా పరిపూర్ణమైనది. బాబా మహిమను వారు స్నానము చేయుచున్నప్పుడు , విసరునపుడు, రుబ్బునప్పుడు, ధాన్యము దంచునప్పుడు, తదితర గృహ కృత్యముల వారు చక్కని పాటలు పాడుచుండిరి. అవి పాడి వారికి, విన్నవారికి మనశ్శాంతి కలుగజేయుచుండెను.

బాబా చెప్పిన అర్థము

బాబా కు సంస్కృతము వచ్చునని నమ్మువారుందురు. ఒకనాడు భగవద్గీతలోని ఒక శ్లోకమునకు బాబా చక్కని అర్థమును నానాసాహెబు చాందోర్కరుకు బోధించి ఆశ్చర్యము కలుగజేసెను. ఈ విషయమును గూర్చి బి.వి. దేవుగారు (శ్రీ సాయి లీల సంపుటి, పుట 563- స్పట విషయ) వ్రాసినారు. వారు స్వయముగా నానాసాహెబు చాందోర్కరు వద్దనుంచి కొన్ని సంగతులు తెలిసికొనుటచే ఆ వృత్తాంతము ఈ దిగువనివ్వ బడెను.

నానాసాహెబు చాందోర్కరు వేదాంతమును బాగా చదివినవారు. ఆయన భగవద్గీత వివిధ వ్యాఖ్యానములతో చదివి యున్నందున తన పాండిత్యమునకు గర్వించుచుండెను. బాబా కీ విషయముగాని , సంస్కృతముగాని తెలియదని ఆయన అభిప్రాయము. అందుచే ఒకనాడు అతని గర్వమణచెను.

ఆ తొలి రోజులలో భక్తులు గుంపులుగుంపులుగా రానప్పుడు బాబా భక్తుల సంశయముల దీర్చుటకు ఒంటరిగా వారితో మసీదులో మాట్లాడుచుండెను. బాబా దగ్గర నానా కూర్చొని వారి కాళ్ల నొత్తుచు నోటితో ఏదో గొణుగుకొనుచుండెను.

బాబా : నానా! ఏదో గొణుగుచున్నావు?

నానా : సంస్కృతము శ్లోకమును వల్లించుచున్నాను.

బాబా : ఏ శ్లోకము?

నానా : భగవద్గీతలోనిది.

బాబా : గట్టిగా చదువుము.

నానా : భగవద్గీత 4వ అధ్యాయము, 34వ శ్లోకము ఈ క్రింది విధముగా చదివెను.

“ తద్విద్ధి ప్రణి పాతేన పరిప్రశ్నేన సేవయా
ఉపదేక్ష్యంతి తే జ్ఞానిన స్తత్వదర్శిన: ”

బాబా : నానా ! అది నీకు బోధపడునా?

నానా : అవును.

బాబా : నీకు తెలిసినచో నాకు చెప్పుము.

నానా : దాని తాత్పర్యమిది. సాష్టాంగ నమస్కారము చేయుట అనగా పాదములపై బడుట, గురుని ప్రశ్నించుట, వారి సేవచేయుట ద్వారా ఈ జ్ఞానమును తెలిసికొనుము. అప్పుడు మోక్షమును పొందు జ్ఞానము గలవారు అనగా, పరబ్రహ్మము తెలిసినవారు ఆ జ్ఞానము నుపదేశించెదరు.

బాబా : నానా ! శ్లోకము యొక్క తాత్పర్యమక్కరలేదు. ప్రతిపదార్ధము, వ్యాకరణము, మరియు దాని అర్ధము చెప్పుము.

అప్పుడు నానా ప్రతి పదమునకు అర్ధము చెప్పెను.

బాబా : నానా ! ఉత్త సాష్టాంగ నమస్కారము చేసినచో చాలునా?

నానా : ప్రణిపాత యను పదము కింకొక అర్ధము నాకు తెలియదు. ప్రణిపాత యనగా సాష్టాంగనమస్కారమని నాకు తెలియును.

బాబా : పరి ప్రశ్న యనగా నేమి?

నానా : ప్రశ్న లడుగుట

బాబా : ప్రశ్న యనగానేమి?

నానా : అదే, అనగా ప్రశ్నించుట.

బాబా : పరిప్రశ్న యన్నను ప్రశ్నయన్నను ఒక్కటేయయినచో, వ్యాసుడు ‘పరి ’యను ప్రత్యయమును ప్రశ్నకు ముందేల ఉపయోగించెను? వ్యాసుడు తెలివితక్కువవాడా?

నానా : పరిప్రశ్న యను మాటకు నాకితర అర్థమేమి తెలియదు.

బాబా : సేవ యనగా నెట్టిది?

నానా : ప్రతి రోజు మేము చేయుచున్నట్టిది.

బాబా : రెండవ పంక్తి లోని "ఉపదేక్ష్యంతి తే జ్ఞానం" అను దానిలో జ్ఞానమును పదమునుపయోగించకుండా ఇంకొక పదముపయోగింవగలవా?

నానా : అవును.

బాబా : ఏ పదము?

నానా : అజ్ఞానము

బాబా : జ్ఞానమునకు బదులు అజ్ఞానము ఉపయోగించినచో ఈ శ్లోకములో నేమైనా అర్థము గలదా?

నానా : లేదు. శంకర భాష్య మీవిధముగా చెప్పుటలేదు.

బాబా : వారు చెప్పనిచో పోనిమ్ము; అజ్ఞానము అను పదమునుపయోగించిన యెడల తగిన అర్థము వచ్చుచున్నప్పుడు దాని నుపయోగించుటకేమైనా ఆక్షేపణ గలదా?

నానా : అజ్ఞానము పదమును చేర్చి దాని అర్థము విశదపరచుట నాకు తెలియదు.

బాబా : కృష్ణుడు అర్జునుని జ్ఞానులకు తత్వదర్శులకు నమస్కారము, ప్రశ్నించుట, సేవ చేయుమని చెప్పనేల? స్వయముగా కృష్ణుడు తత్త్వదర్శి కాడా? వారు నిజముగా జ్ఞానమూర్తియే కదా!

నానా : అవును, అతడు తత్వదర్శియే, కాని అర్జునునితర జ్ఞానులనేల సేవించుమనెనో నాకు తోచుటలేదు.

బాబా : నీకిది బోధపడలేదా?

నానా సిగ్గుపడెను. అతని గర్వ మణిగెను. అప్పుడు ఇట్లు వ్యాఖ్యానించెను.

1. జ్ఞానులముందు ఉత్త సాష్టాంగము చేసినచో సరిపోదు. మనము సద్గురువు నకు సర్వస్వ శరణాగతి చెయవలెను.

2. ఊరక ప్రశ్నించుట చాలదు. దుర్బుద్ధితోగాని, దొంగయెత్తుతోగాని వారిని బుట్టలో వేయుటకు గాని, వారి తప్పులను పట్టుటకుగాని, పనికిమాలిన ఆసక్తితో అడగకూడదు. నిజముగా తెలిసికొన్న దానిచే మోక్షము

పొందుటకుగాని, ఆధ్యాత్మికాభివృద్ధికి గాని యడుగవలెను.

3. సేవ యనగా ఇష్టమున్నచో చేయవచ్చును. లేనిచో మానవచ్చుననే అభిప్రాయముతో చేయునది సేవకాదు. శరీరము తనదికాదనియు, దానికి తాను యజమాని కాదనియు భావింపవలెను. ఇట్లు చేసినచో సద్గురువు శ్లోకములో చెప్పబడిన జ్ఞానమును బోధించును.

గురువు జ్ఞానమును బోధించునగా నానాకు అర్థము కాలేదు.

బాబా : జ్ఞానము ఉపదేశమెట్లగును? అనగా సాక్షాత్కారము బోధించుట ఎట్లు? అజ్ఞానమును నశింపజేయు జ్ఞానము.

జ్ఞానేశ్వర మహారాజు ఇట్లు చెప్పియున్నారు. 'అజ్ఞానమును తొలగించుట ఇట్లు. ఓ అర్జునా! స్వప్నము, నిద్ర తొలగిపోయినచో మిగులనిది నీవుగా గ్రహింపుము. జ్ఞానమనగా అజ్ఞానమును నశింపజేయుటయే అద్వైతము. ద్వైతమును నశింపజేసెదమనగా, అద్వైతమును గూర్చి చెప్పుట. చీకటిని నశింపజేసెద మనినచో, వెలుతురు గూర్చి చెప్పుట.

అద్వైతమును పొందవలెననిచో, ద్వైతమను భావమును మనలో నుంచి తీసివేయవలెను. అదియే అద్వైతము పొందు జ్ఞానము. ద్వైతము లోనే యుండి అద్వైతమును గూర్చి మాట్లాడగలవారెవ్వరు? ఎవరైననట్లు చేసినచో నా స్థితిలోనికివారు వస్తేనే గాని వారికి అది యెట్లు తెలియును.?

దాని నెట్లు పొందెదరు? శిష్యుడు గురువు వలె జ్ఞాన మూర్తియే. వీరిద్దరికి భేదమేమనగా గ్రహించు తీరు, గొప్ప సాక్షాత్కారము, ఆశ్చర్యకరమైన మానవతీత సత్వము, మహాశక్తిమత్వము, మరియు ఐశ్వర్యయోగము.

సద్గురువు నిర్గుణుడు, సచ్చిదానందుడు. వారు మానవాకారమున నవతరించుట, మానవులను లేవనెత్తుటకును ప్రపంచమునుద్ధరించుటకును మాత్రమే. దానివలన వారి అసలయిన నిర్గుణ స్వభావము కొంచెముగూడా చెడిపోదు. వారి సత్యస్వరూపము, దైవశక్తి, జ్ఞానము తరుగుకుండనుండెను.

శిష్యుడు కూడా నట్టి స్వరూపము కలవాడె. కాని యతని అనేక జన్మల యజ్ఞానము తానే శుద్ధ చైతన్యమను సంగతిని కప్పివేయును.

అతడు "నేను సామాన్య నికృష్ట జీవుడను" అనుకొనుచు గురువు ఈ అజ్ఞానమును మూలముతో తీసివెయవలెను. తగిన ఉపదేశము నివ్వవలెను. లెక్కలేనన్ని జన్మలనుంచి సంపాదించిన అజ్ఞానమును గురువు నిర్మూలించి ఉపదేశించవలెను.

ఎన్నో జన్మల నుంచి తాను నికృష్ఠ జీవుడనుకొను శిష్యుని గురువు "నీవే దైవము, శక్తి యుతుడవు,

ఐశ్వర్యశాలివి" అని బోధించును.

అప్పుడు శిష్యుడు కొంచెముగ తానే దైవమని గ్రహించును. తాను శరీరమనియు, తానొక జీవిననియు లేదా అహంకారమనియు, దేవుడు, లోకము తనకంటే వేరనియు తలంచు నితాంతభ్రమ అనేక జన్మల నుంచి సంతోషము, విచారము, ఈ రెంటియొక్క మిశ్రమము కలిగెను.

ఈ భ్రమను, ఈ దోషమును, ఈ మూల అజ్ఞానమును గూర్చి అతడు విచారమారంభించవలెను. ఈ అజ్ఞానమెట్లు అంకురించినది? అది ఎక్కడ నున్నది? అను దాన్ని చూపుటచే గురూపదేశమందురు. ఈ దిగువ వివరించిన అజ్ఞాన లక్షణములు:

1. నేను జీవిని (ప్రాణిని)

2. శరీరమే ఆత్మ (నేను శరీరమును)

3. భగవంతుడు, ప్రపంచము, జీవుడు వేర్వేరు.

4. నేను దేవుడను కాను.

5. శరీరమాత్మ కాదని తెలిసికొనకుండుట.

6. దేవుడు, జీవుడు, ప్రపంచము ఒకటేయని తెలిసికుండుట

ఈ తప్పులన్నియు చూపించనిదే , శిష్యుడు దేవుడనగా, ప్రపంచమనగా, శరీరమనగానేమో తెలియజాలడు.

వానిలో వానికి ఎట్టి సంబంధము కలదో ఒకటి ఇంకొకటికంటే వేరైనదా లేక రెండును ఒకటేనా యను సంగతి గ్రహింపజాలడు. ఈ సంగతులను బోధించుటకు వాని అజ్ఞానము నశింపచేయుటకు చెప్పునది జ్ఞానమా? వాని తప్పును వానికి చూపు వాని అజ్ఞానమును నశింపజేయుటకొరకే.

బాబా యింకను ఇట్లనెను.

1. ప్రణిపాత మనగా శరణాగతి చేయుట, 2. శరణాగతి యనగా తనువు (శరీరము), మన(మనస్సు)

, ధనము (ఐశ్వర్యము)ల నర్పించుట. 3. శ్రీ కృష్ణుడు అర్జునునితో ఇతర జ్ఞానుల నాశ్రయించనేల?

సద్భక్తుడు సర్వము వసుదేవమయిముగ భావించును. భక్తుడు ఏ గురువునైన శ్రీ కృష్ణునిగనే భావించును. గురువు శిష్యుని వాసుదేవుడుగాను, శ్రీ కృష్ణుడు ఇద్దరిని తన ప్రాణము, ఆత్మలుగాను భావించును.

అటువంటి భక్తులు, గురువులు గలరని శ్రీ కృష్ణుడు తెలిసియుండుటచే, వారిని గూర్చి అర్జునునికి చెప్పెను. అట్టివారి గొప్పతనము హెచ్చి అందరికి తెలియవలెననియే కృష్ణుడిట్లు పేర్కొనెను.

సమాధి మందిర నిర్మాణము

బాబా తాను చేయ నిశ్చయించుకొన్న పనులు గూర్చి ఎప్పుడును మాట్లాడువారు కారు. ఏమి సందడి చెయువారు కారు. సంగతి సందర్భములను బట్టి వాతావరణమును మిక్కిలి యుక్తిగా నేర్పరచి తప్పనిసరి ఫలితములు కలిగించు చుండువారు. అందుకు సమాధి మందిర నిర్మాణము ఒక ఉదాహరణ.

నాగపూరు కోటీశ్వరుడు, శ్రీమాన్ బాపు సాహెబు బుట్టీ, శిరిడీలో సకుటుంబముగా నుండెడివారు. అతనికి అచట సొంత భవనముండిన బాగుండునని ఆలోచన కలిగెను. కొన్నాళ్ళు పిదప దీక్షిత్ వాడలో నిద్రించుచుండగా అతనికొక దృశ్యము కనిపించెను.

బాబా స్వప్నములో నగుపడి యొక వాడాను మందిరముతో సహా నిర్మించుమనెను. అచ్చట నిద్రించుచున్న

శ్యామాకు కూడా అట్టి దృశ్యము కనిపించెను.

బాపు సాహెబు లేచి శ్యామా ఏడ్చుచుండుట చూచి కారణమడిగెను.

శ్యామా యిట్లు చెప్పెను." బాబా నా దగ్గరకు వచ్చి మందిరముతో వాడాను నిర్మింపుమనెను. నేను అందరి కొర్కెలను నెరవేర్చెదనెను. బాబా ప్రేమ మధురమైన పలుకులు విని, భావావేశమై మైమరచితిని; నా గొంతుక ఆర్చుకొనిపోయెను. నా కండ్ల నీరు కారుచుండెను. నేను యేడ్చుట మొదలిడితిని."

వారిద్దరి దృశ్యములు ఒకటే అయినందులకు బాపు సాహేబు బుట్టీ విస్మయమందెను. ధనవంతుడగుటచేతను, చెతనయినవాడగుటచేతను, అచ్చటొక వాడాను నిర్మించుటకు నిశ్చయించుకొని మాధవరావు (శ్యామా) సహాయముతో ఒక ప్లాను వ్రాసెను.

కాకా సాహెబు దీక్షిత్ దాని నామోదించెను. దానిని బాబా ముందర పెట్టగా, బాబా కూడా వెంటనే ఆమోదించెను. కట్టుట ప్రారంభించిరి. శ్యామా పర్యవేక్షణ చేయుచుండెను.

భూమ్యుపరిగృహము, భూగృహము, బావి పూర్తియయ్యెను. బాబా కూడా లెండీకి పోవునప్పుడు, తిరిగి వచ్చునప్పుడు కొన్ని మార్పులును సలహాలను యిచ్చుచుండెను. మిగిలిన పనియంతయు బాపుసాహెబు జొగును చూడుమనిరి.

అది నిర్మించునప్పుడు, బాపు సాహెబు బుట్టీకి ఒక ఆలోచన కలిగెను. చుట్టు గదులుండి, దాని మధ్యనొక విశాలమైన హాలులో మురళీధరుని (శ్రీ కృష్ణుని) ప్రతిమను ప్రతిష్ఠ చేయవలెనని శ్యామాకు చెప్పెను. నాడా ప్రక్కనుంచి బాబా పోవుచుండగా వారిని శ్యామా యీ విషయమడుగగా బాబా అందులకు సమ్మతించి " దెవాలయము పూర్తి కాగానే నేనే యచ్చట నివసించుటకు వచ్చెదను" అని వాడావయిపు జూచుచు " వాడా ముచ్చట నుందము. అందరు కలిసి మెలిసి ఆడుకొందుము. ఒకరినొకరు కౌగిలించు కొని సంతోషముగా

నుండవచ్చును" అనెను.

దేవస్థాన మధ్య మందిరము కట్టుటకది తగిన శుభ సమయమా అని శ్యామా అడుగగా, బాబా సమ్మతించుటచె ' శ్యామా కొబ్బరికాయ తెచ్చి పగులగొట్టి పనిని ప్రారంభించెను. కొద్ది కాలములో పని పూర్తి అయ్యెను. మురళీధర్ విగ్రహము తయారుచేయుటకాజ్ఞాపించిరి.

అది తయారు కాకమును పే కొత్త సంగతి జరిగెను. బాబాకు తీవ్రమైన జ్వరము వచ్చెను. వారు కాయమును వి డుచుటకు సిద్ధముగా నుండిరి. బాపుసాహెబు మిక్కిలి విచారగ్రస్తుడయ్యెను. నిరాశపడెను.

బాబా సమాధి చెందినచో, తన వాడా బాబా పాదములచే పవిత్రము కాదనియు, తాను మదుపు పెట్టిన లక్షరూపాయలు వ్యర్థ మగుననియు చింతించెను.

కాని బాబా సమాధి చెందక ముందు "నన్ను రాతి మందిరములో నుంచుడు" అన్నటి పలుకులు బాపూసాహెబుగాక అందరికి ఊరట కలిగించెను.

సకాలమున బాబా పవిత్ర శరీరము మధ్య మందిరములో బెట్టి సమాధి చేసిరి. ఇట్లు మురళీధర్ కొరకు నిర్ణయించిన స్థలమందు బాబా ను సమాధిచేయుటచే బాబాయే మురళీధరుడనియు, బుట్టీవాడాయే సమాధి మందిరమనియు అర్థము గ్రహించవలెను.

వారి విచిత్ర జీవితము లోతున కనుగొన శక్యము కాదు. తాను కట్టించిన వాడాలో బాబా పవిత్ర శరీరము సమాధి అగుటచే బాపు సాహెబు బుట్టీ మిగుల ధన్యుడు, అదృష్టశాలి.

ఓం నమో శ్రీ సాయి నాధాయ
శాంతి: శాంతి: శాంతి:
ముప్పది తొమ్మిదవ అధ్యాయము సంపూర్ణము.

నలుబదియవ అధ్యాయము

శ్రీ సాయి సమర్థుడు, పావన మూర్తి. తన భక్తులకిహపర విషయములందు తగిన సలహాలనిచ్చి జీవిత పరమావధిని పొందునట్లు చేసి వారిని సంతోషపెట్టును. సాయి తన హస్తమును భక్తుల తలపై పెట్టి తమ శక్తులను వారిలోనికి పంపించి భేదబావమును నశింపజేసి, అప్రాప్యమును ప్రాప్తింపజేసెను.

వారు తమ భక్తుల యెడ బేధము లేక నమస్కరించినవారిని కౌగిలించుకునువారు. వర్షాకాలంలో నదులు కలియు సముద్రము వలె బాబా భక్తులతో కలిసి తమ శక్తిని స్థాయిని శిష్యులకిచ్చును. దీనిని బట్టి, ఎవరయితే భగవద్ భక్తుల లీలలను పాడెదరో వారు భగవంతుని లీలలను పాడినవారికంటే గాని, అంతకంటే ఎక్కువగాని దేవుని ప్రే ఎమకు పాత్రులగుదురని తెలియవలెను. ఇక ఈ అధ్యాయములోని కథలవైపు మరలుదము.

దేవుగారింట ఉద్యాపన వ్రతము

దహనులో బి.వి. దేవుగారు మామలతదారుగా నుండెను. వారి తల్లి 25, 30 నోములు నోచెను. వాని ఉద్యాపన చె ́యవలసి యుండెను. ఈ కార్యములో 100, 200 బ్రాహ్మణులకు భోజనము పెట్టవలసియుండెను. ఈ శుభ కార్యముకు ముహూర్తము నిశ్చయమయ్యెను.

దేవుగారు బాపు సాహెబు జోగ్ గారికొక లేఖ వ్రాసిరి. అందులో బాబా ఈ శుభకార్యమునకు దయచేయ వలయుననియు, వారు రాకున్నచో అసంతృప్తికరముగ నుండుననియు వ్రాసెను. జోగ్ ఆ ఉత్తరము చదివి బాబా కు వినిపించెను.

మనఃపూర్వకమయిన ఆ విజ్ఞాపనను విని బాబా యిట్లనెను. "నన్నే గురుతుంచుకొనువారిని నేను మరువను. నాకు బండిగాని టాంగాగాని, రైలుగాని, విమానముగాని అవసరము లేదు. నన్ను ప్రేమతో పిలుచువారివద్దకు నేను పరుగెత్తి పోయి ప్రత్యక్షమయ్యెదను. అతనికి సంతోషమయిన జవాబు వ్రాయుము. నీవు, నేను ఇంకొకరు సంతర్పణకు వచ్చెదమని వ్రాయుము."

జోగ్ బాబా చెప్పినది దేవుకు వ్రాసెను. దేవుగారెంతో సంతసించిరి. కాని బాబా రహాతా, రుయి, నీమగాం దాటి ప్రత్యక్షముగా ఎక్కడికి పోరని ఆయనకు తెలియును. బాబాకు ఆవశ్యకమైనదేమియులేదు. వారు సర్వాంతర్యామి ుయగుటచే హఠాత్తుగా నేరూపమున నయిన వచ్చి, తమ వాగ్దానము పాలించువచ్చుననుకొనెను.

ఉద్యాపనకు కొద్ది రోజులు ముందు, బెంగాలీ దుస్తులను ధరించిన సన్యాసియొకడు గో సంరక్షణకయి సేవచె ́యుచు దహను స్టేషన్ మాస్టరు వద్దకు చందాలు వసూలు చేయు మిషతో వచ్చెను. స్టేషను మాస్టర్, ఊరిలోనికి పోయి మామలతదారుని కలిసికొని వారి సహాయముతో చందాలు వసూలు చేయుమనెను.

అంతలో మామలతదారే అచ్చటికి వచ్చెను. స్టేషను మాస్టరు సన్యాసిని దేవుగారికి పరిచయమొనర్చెను. ఇద్దరు ప్లాట్‌ఫారమ్ మీద కూర్చుండి మాట్లాడిరి. దేవు, ఊరిలో నేదో మరో చందా పెట్టి రావు సాహెబు నరోత్తమ శెట్టి నడుపుచుండుటచే, నింకొకటి యిప్పుడే తయారుచేయుటకు బాగుండదని చెప్పి 2 లేదా 4 మాసముల పిమ్మట రమ్మనెను.

ఈ మాటలు విని సన్యాసి అచట నుండి పోయెను. ఒక నెల పిమ్మట ఆ సన్యాసి యొక టాంగాలో వచ్చి 10గంటలకు దేవుగడి యింటిముందర ఆగెను. చందాలకొరకు వచ్చెనేమోయని దేవు అనుకొనెను. ఉద్యాపనకు కావలసిన పనులలో దేవుగారు నిమగ్నులై యుండుట జూచి, తాను చందాల కొరకు రాలేదనియు భోజనమునకై వచ్చితిననియు సన్యాసి చెప్పెను.

అందుకు దేవు "మంచిది : చాల మంచిది. మీకు స్వాగతము. ఈ స్వగృహము మీదే " యనెను.

అప్పుడు సన్యాసి " ఇద్దరు కుర్రవాళ్ళు నాతో నున్నారు " అనెను. దేవు;మంచిదే, వారితో కూడా రండు" అనెను.

ఇంకా రెండు గంటల కాలపరిమితి యుండుటచే, వారికొరకు ఎచ్చటికి పంపవలెనని యడిగెను. సన్యాసి ఎవరిని పంపనవసరములేదనియు తామే స్వయముగా వచ్చెదమనియు చెప్పెను.

సరిగా 12 గంటలకు రమ్మని దేవు చెప్పెను. సరిగా 12 గంటలకు ముగ్గురు వచ్చి సంతర్పణతో భోజనము చేసిన పిమ్మట వెడలిపోయిరి.

ఉద్యాపన పూర్తికాగానే దేవుగారు బాపుసాహేబు జోగుకు ఉత్తరము వ్రాసెను. అందులో బాబా తన మాట తప్పెనని వ్రాసెను. జోగు ఉత్తరము తీసి బాబా వద్దకు వెళ్ళెను.

దానిని తెరువక మునుపే బాబా యిట్లనెను. " హా! వాగ్దానము చేసి, దగా చేసితిననుచున్నాడు. ఇద్దరితో కూడా నేను సంతర్పణకి హాజరయితిని, కాని నన్ను పోల్చుకోలేకపోయెనని వ్రాయుము. అట్టివాడు నన్ను పిలువనేల? సన్యాసి చందాల కొరకు వచ్చెనని యనుకొనెను. అతని సంశయమును తొలగించుటకే మరిద్దరితో వచ్చెదనంటిని. ముగ్గురు సరిగా భోజనము వేళకు వచ్చి యారగించలేదా? నామాట నిలబెట్టుకొనుటకు ప్రాణములనైన విడిచెదను. నా మాటలను నేనెప్పుడు పొల్లు చేయను"

ఈ జవాబు జోగ్ హృదయములో ఆనందము కలుగజెసెను. బాబా సమాధానమంతయు దేవుగారికి వ్రాసెను. దానిని చదువగనే దేవుకు ఆనందభాష్పములు దొరలెను. అనవసరముగా బాబా ను నిందించినందువలన పశ్చాత్తాపపడెను.

సన్యాసి మొదటి రాకచే తానెట్లు మోసపోయెనో; సన్యాసి చందాలకు తాను గ్రహింపలేక మోసపోవుట- మొదలైనవి అతనికి ఆశ్చర్యము కలుగజెసెను.

భక్తులు పూర్ణముగా సద్గురువును శరణు వేడినచో, వారు తమ భక్తుల యిండ్లలో శుభ కార్యములను సవ్యముగా నెరవేరునట్లు జూచెదరు. అనునది ఈ కథ వల్ల స్పష్టపడుచున్నది.

హేమాండ్‌పంతు ఇంట హోలీ పండుగ భోజనము

ఇక బాబా తన ఫోటో రూపమున సాక్షాత్కరించి భక్తుని కోరిక నెరవేర్చిన మరొక కథను చెప్పెదము.

1917 వ సంవత్సరమున హోలీ పండుగనాడు వేకువజామున హేమాండ్‌పంతు కొక దృశ్యము కనిపించెను. చక్కని దుస్తులు ధరించిన సన్యాసి వలె బాబా కన్పించ, నిద్ర నుండి లేపి ఆనాడు భోజనమునకు వారింటికి వచ్చెదనని చెప్పెను. ఇట్లు తనను నిద్ర నుండి లేపినది కూడా కలలోని భాగమే.

నిజముగా లేచి చూచుసరికి సన్యాసిగాని బాబా గాని కనిపించలేదు.

స్వప్నమును బాగుగా గుర్తు తెచ్చుకొనగా సన్యాసి చెప్పిన ప్రతిమాట జ్ఞాపకమునకు వచ్చెను. బాబా గారి సహవాసము ఏడు సంవత్సరముల నుండి ఉన్నప్పటికి, బాబా ధ్యానము నెల్లప్పుడు చేయు చున్నప్పటికీ, బాబా తన యింటికి వచ్చి భోజనము చేయునని అతడనుకొనలేదు.

బాబా మాటలకు మిగుల సంతసించి తన భార్య వద్దకు పోయి ఒక సన్యాసి భోజనమునకు వచ్చునుగాన, కొంచెము బియ్యము ఎక్కువ పోయవలెనని చెప్పెను. అది హోలీ పండుగ దినము. వచ్చువారెవరని ఎక్కడనుంచి వచ్చుచున్నారని , ఆమె యడిగెను.

ఆమెననవసరము గా పెడదారి పట్టించక ఆమె యింకొక విధముగా భావింపకుండునట్లు జరిగినది జరిగినట్లుగా చెప్పనెంచి, తాను గాంచిన స్వప్నమును తెలియజేసెను. శిరిడీ లో మంచి మంచి పిండివంటలను విడిచి బాబా తనవంటి వారింటికి బాంద్రాకు వచ్చునాయని, ఆమెకు సంశయము కలిగెను. అందులకు హేమాండ్‌పంతు బాబా స్వయముగా రాకపోవచ్చును. కాని ఎవరినైన బంపవచ్చును కనుక కొంచెము బియ్యము ఎక్కువ పోసినచో నష్టము లేదనెను.

మధ్యాహ్న భోజనమునకై ప్రయత్నములన్నియు చేసిరి. మిట్ట మధ్యాహ్నమునకు సర్వము సిద్ధమయ్యెను. హోలీ పూజ ముగిసెను. విస్తళ్ళు వేసిరి. ముగ్గులు పెట్టిరి. భోజనమునకు రెండు పంక్తులు తీర్చిరి. రెండింటి మధ్య నొక పీట బాబా కొరకమర్చిరి. గృహములోని వారందరు కొడుకులు, మనుమలు, కుమార్తెలు, అల్లుళ్ళు మొదలగు వారందరు వచ్చి వారివారి స్థలముల నలంకరించిరి.

వండిన పదార్థములు వడ్డించిరి. అందు అతిథి కొరకు కనిపెట్టికొని యుండిరి. 12 గంటలు దాటినప్పటికి ఎవరు రాలేదు. తలుపు తీసి గొళ్ళెము పెట్టిరి. అన్న శుద్ధి అయ్యెను, అనగా నెయ్యి వడ్డించిరి.

భోజనము ప్రారంభించుటకిది యొకగురు అగ్నిహోత్రునుకు శ్రీ కృష్ణునకు నైవేద్యము సమర్పించిరి. అందరు భో

జనము ప్రారంభింపబోవుచుండగా, మేడ మెట్లపై చప్పుడు వినిపించెను.

హేమాండ్‌పంతు వెంటనే పోయి తలుపు తీయగా ఇద్దరు మనుష్యులచట నుండిరి. 1అలీ మహమ్మద్ 2. మౌలానా ఇస్ముమజాఫర్. ఆ ఇరువురు వడ్డన మంతయు పూర్తియై అందరును భోజనము చేయుటకు సిద్ధముగా నుండుటకు గమనించి హేమాండ్‌పంతు ను క్షమించుమని కోరి యిట్లు చెప్పిరి. " భోజన స్థలము విడిచిపెట్టి మావద్దకు పరుగెత్తుకొని వచ్చితివి. తక్కినవారు నీ కోరికు చూచుచున్నారు. కావున, ఇదిగో నీ వస్తువును నీవు తీసికొనుము. ఆ తరువాత తీరుబడిగా వృత్తాంతమంతయు దెలిపెదము" అట్లనుచు తమ చంకలో నుంచి ఒక పాత వార్తా పత్రికలో కట్టిన పటమును విప్పి టేబుల్ పైన బెట్టిరి.

హేమాండ్‌పంతు కాగితము విప్పి చూచుసరికి అందులో పెద్దదియగు చక్కని సాయిబాబా పటముండెను. అతడు మిగుల ఆశ్చర్యపడెను. అతని మనస్సు కరిగెను. కండ్ల నుండి నీరు కారెను. శరీరము గగుర్పాటు చెందెను.

బాబా ఈ విధముగా తన లీలచే ఆశీర్వదించెనని యనుకొనెను. గొప్ప ఆసక్తితో నీకా పటమెట్లు వచ్చెనని అలీ మహమ్మద్‌ను అడిగెను. అతడా పటమొక యంగడిలో కొంటిననియు, దానికి సంబంధించిన వివరములన్నియు తరువాత తెలియజేసెదననెను.

తక్కినవారు భోజనమునకు కనిపెట్టుకొని యుండుటచే త్వరగా పొమ్మనియనెను. ఆ పటము బాబా కొరకు వేసిన పీటపై బెట్టి వండిన పదార్థములన్నియు వడ్డించి, నైవేద్యము పెట్టిన పిమ్మట అందరు భుజించి సకాలమున పూర్తి చేసిరి.

పటములోనున్న బాబా యొక్క చక్కని రూపును జూచి అందరు అమితా నంద భరితులయిరి. ఇదంతయు నెట్లు జరిగెనని ఆశ్చర్యపడిరి.

ఈ విధముగా బాబా హేమాండ్‌పంతుకు స్వప్నములో చెప్పిన మాటలను నెరవేర్చి తన వాగ్దానమును పాలించుకొనెను. ఆ ఫోటో వివరములు అనగా నది అలీ మహమ్మదుకెట్లు దొరికెను.? అతడెందుకు దెచ్చెను? దానిని హేమాండ్‌పంతు కెందుకిచ్చెను? అనునవి వచ్చే అధ్యాయములో చెప్పుకొందుము.

ఓం నమో శ్రీ సాయి నాధాయ

శాంతి: శాంతి: శాంతి:

నలుబదియవ అధ్యాయము సంపూర్ణము.

సాయిబాబా జీవిత చరిత్రము

నలుబదియొకటవ అధ్యాయము

గత అధ్యాయములో చెప్పిన ప్రకారం ఈ అధ్యాయములో చిత్ర పటము యొక్క వృత్తాంతము చెప్పెదము.

గత అధ్యాయములోని విషయము జరిగిన 9 సంవత్సరములకు అలీ మహమ్మద్, హేమాండ్‌పంతు ను కలిసి ఈ దిగువ కథ అతనికి జెప్పెను.

ఒకనాడు బొంబాయి వీథులలో బోవునపుడు, వీథిలో తిరిగి అమ్ము వాని వద్ద అలీ మహమ్మద్ సాయిబాబా పటమును కొనెను. దానికి చత్రము కట్టించి, తన బాంద్రా యింటిలో గోడకు వ్రేలాడదీసెను. అతడు బాబాను ప్రేమించుటచే ప్రతిరోజు చిత్రపటము దర్శనము చేయుచుండెను.

హేమాండ్‌పంతుకు ఆ పటమిచ్చుటకు 3 నెలల ముందు అతడి కాలుమీద కురుపు లేచి బాధపడుచుండెను. దానికి శస్త్ర చికిత్స జరిగెను. అప్పుడతడు బొంబాయిలో తన బావమరిది యగునూర్ బహమ్మద్‌పీర్ భాయి యింటిలో పడియుండెను.

బాంద్రాలో తన ఇల్లు 3 మాసముల వరకు మూయబడి యుండెను. అక్కడ ఎవ్వరును లేకుండిరి. అచ్చట ప్రసిద్ధి జెందిన అబ్దుల్ రహిమాన్ బాబా, మౌలానా సాహెబు మహమ్మద్ హుసేను, సాయిబాబా, తాజుద్దీన్ బాబా మొదలగు (సజీవ) యోగుల పటములుండెను. వానిని కూడా కాల చక్రము విడువలేదు.

అతడు వ్యాధితో బాధపడుచు బొంబాయిలో నుండెను. బాంద్రాలో ఆ పటములేల బాధపడవలెను? పటములకు గూడా చావు పుట్టుకలున్నట్లుండెను. పటములన్నియు వానివాని అదృష్టములనుభవించెను. గాని అదెట్లు తప్పించుకొనగలిగెనో నాకింతవరకెవరు చెప్పలేరైరి. దీనిని బట్టి సాయిబాబా సర్వాంతర్యామి యనియు, సర్వవ్యాప్తి యనియు ననంత శక్తుడనియు దెలియుచున్నది.

అనేక సంవత్సరముల క్రిందట యోగియగు అబ్దుల్ రహిమాన్ బాబా యొక్క చిన్న పటమును మహ్మద్ హుసెన్ తారియా వద్ద సందానించెను. దానిని తన బావమరిది యగు నూర్ మహమ్మద్ పీర్ బాయికి ఇచ్చెను. అది అతని టేబిల్‌లో 8 సంవత్సరములు పడియుండెను.

ఒకనాడు అతడు దానిని జూచెను. అతడు దానిని ఫోటోగ్రాఫర్ దగ్గరకు తీసికొనిపోయి సజీవ ప్రమాణమంత పెద్దదిగా చేయించి దాని ప్రతులను తన బంధువులకు, స్నేహితులకు పంచిపెట్టెను. అందులో ఒకటి అలీ మహమ్మదుకిచ్చెను. దాని నతడు తన బాంద్రా యింటిలో పెట్టెను.

నూర్ మహమ్మద్, అబ్దుల్ రహమాన్ గారి శిష్యుడు. గురువు నుండు దర్బారులో నుండగా నతడు గురువుగారికి దీనిని కానుకగా నిచ్చుటకు పోగా వారు మిక్కిలి కోపించి కొట్ట బోయి నూర్ మహమ్మదు నచటి నుండి తరిమివేసిరి. అతడు మిగుల విచారపడి చికాకు పొందెను.

తన ద్రవ్యమంతయు నష్ట పడుటయేగాక గురువుగారి కోపమునకు, అసంతుష్టికీ కారణమాయెనుగదా అని చింతించెను. విగ్రహారాధన గురువుగారికి ఇష్టము లేకుండెను. ఆ పటము అపోలోబందరుకు తీసికొనిపోయి , ఒక పడవను అద్దెకు కట్టించుకొని సముద్రములోనికి పోయి, దానినక్కడ నీళ్ళలో ముంచి వేసెను. తన బంధువుల వద్ద నుంచి స్నేహితుల వద్ద నుంచి పటములను తెప్పించి (6 పటములు) వానిని కూడా బాంద్రా సముద్రములో ముంచెను.

ఆ సమయమున అలీ మహమ్మద్ తన బావమరిది యింటిలో నుండెను. యోగుల పటములను సముద్రములో పడవైచినచో తన వ్యాధి కుదురునని బావమరిది చెప్పెను. ఇది విని అలీ మహమ్మద్ తన మేనేజర్‌ను బాంద్రా యింటికి పంపి అక్కడున్న పటములనన్నింటిని సముద్రములో వేయించెను.

రెండు నెలల పిమ్మట అలీ మహమ్మద్ తన ఇంటికి తిరిగి రాగా బాబా పటము ఎప్పటివలె గోడమీద నుండుట గమనించి ఆశ్చర్యపడెను. తన మేనేజర్ పటములన్ని దీసివైచి బాబా పటమునెట్లు మరచెనో అతనికె తెలియకుండెను. వెంటనే దానిని తీసి బీరువాలో దాచెను. లేకున్న తన బావగారు దానిని చూచినచో దానిని కూడా నాశనము చేయునని భయపడెను.

దానినెవ్వరికివ్వవలెను? దానిని ఎవరు జాగ్రత్త పరచెదరు? దానిని భద్రముగా ఎవరుంచగలరు? అను విషయముల నాలోచించుచుండగా, సాయిబాబాయే స్వయముగా తనకు సలహానిచ్చి మౌలానా ఇస్మూ ముజరఫ్ కలిసి వారి అభిప్రాయము ప్రకారము చేయవలసినదని చెప్పెను. అలీ మహమ్మద్ మౌలానాను కలిసికొని జరిగినదంతయు చెప్పెను. ఇరువురును బాగుగా ఆలోచించి ఆ పటమును హేమాండ్‌పంతు కివ్వ నిశ్చయించిరి. అతడు దాన్ని జాగ్రత్తపరచునని తోచెను. ఇద్దరును హేమాండ్‌పంతు వద్దకు బోయిరి. సరియైన కాలములో దానిని బహూకరించిరి.

ఈ కథను బట్టి బాబా కు భూత భవిష్యద్వర్తమానములు తెలియుననియు, చాక చాక్యముగా సూత్రములు లాగి తన భక్తుల కోరికలు నెట్టుల నెరవేర్చుచుండెనో కూడా తెలియుచున్నది. ఎవరికయితే ఆధ్యాత్మిక విషయములలో నెక్కువ శ్రద్ధయో వారిని బాబా ప్రేమించుటే కాక వారి కష్టములను తొలగించి వారిని ఆనందభరితులుగా చెయుచుండిరని రాబోవు కథ వలన తెలియును.

గుడ్డ పేలికలను దొంగిలించుట - జ్ఞానేశ్వరి చదువుట

బి.వి. దేవు దహనులో మామలతదారు. జ్ఞానేశ్వరి ఇతర మత గ్రంథములను చదువవలెనని చాలా కాలము నుండి కోరుచుండెను. భగవద్గీతపై మరాఠీ భాషలో జ్ఞానేశ్వరుడు వ్రాసిన వ్యాఖ్యయే జ్ఞానేశ్వరి. ప్రతిదినము భగవద్గీతలొ నొక అధ్యాయమును ఇతర గ్రంథముల నుండి కొన్ని భాగములను పారాయణము చేయుచుండెను. కాని జ్ఞానెశ్వరిని ప్రారంభించగానే ఏదో అవాంతరము లేర్పడుటచే పారాయణమాగిపోవుచుండెను.

మూడు నెలలు సెలవు పెట్టి శిరిడీకి వెళ్ళి అక్కడనుండి తన స్వగ్రామమగు పౌడుకు బోయెను. ఇతర

గ్రంథములన్ని అచట చదువగలిగెను. కాని జ్ఞానేశ్వరి ప్రారంభించగానే ఏమో విపరీతమైన చెడ్డ యాలోచనలు తన మనస్సున ప్రవేశించుటచే చదువలేకుండెను. అతడెంత ప్రయత్నించినను కొన్ని పంక్తులు కూడా చదవలె కపోయెను.

కాబట్టి బాబా తనకు ఆ గ్రంథమందు శ్రద్ధ కలగజేసినప్పుడే, దానిని చదువుమని వారి నోటివెంట వచ్చినప్పుడె దానిని ప్రారంభించెదననియు అంతవరకు దానిని తెరువమనియు, నిశ్చయము చేసికొనెను. అతడు 1914వ సంవత్సరమున ఫిబ్రవరి నెలలో కుటుంబసహితముగ శిరిడీకి వెళ్ళెను.

అక్కడ ప్రతిదినము జ్ఞానేశ్వరి చదువుచుంటివా అని బాపు సాహెబు జోగ్ దేవుగారినడిగెను. దేవు తనకు అట్టి కొ రిక గలదనియు, గాని దానిని చదువుటకు శక్తి చాలకుండెననియు బాబా ఆజ్ఞాపించినచో, దానిని ప్రారంభించెదననియు చెప్పెను.

అప్పుడు జోగ్, ఒక పుస్తకము దీసికొని బాబా కిచ్చినచో, దానిని వారు తాకి పవిత్రము చేసి యిచ్చెదరనియు అప్పటి నుండి నిరాటంకముగా చదువవచ్చుననియు దేవుకు సలహానిచ్చెను. బాబా కు తన ఉద్దేశము తెలియును. కనుక దేవుగారట్లు చేయుటకు అంగీకరించలేదు.

బాబా తన కోరికను గ్రహించలేడా? దానిని పారాయణ చేయుమని స్పష్టముగ నాజ్ఞాపించలేడా? అనెను.

దేవు బాబాను దర్శించి, ఒక రూపాయ దక్షిణ నిచ్చెను. బాబా 20 రూపాయలు దక్షిణ అడుగగా దానిని చెల్లించెను. ఆనాడు రాత్రి బాలకరాముడను వానిని కలిసికొని అతడు బాబా యందు భక్తిని వారి అనుగ్రహమును ఎట్లు సంపాదించెనని ప్రశ్నించెను. మరుసటి దినము హారతి పిమ్మట అంతయు దెలిపెదనని అతడు బదులిచ్చెను.

ఆ మరుసటి దినము దర్శనము కొరకు దేవు వెళ్ళగా బాబా అతనిని 20 రూపాయలు దక్షిణ ఇమ్మనెను. వెంటనె దేవు దానిని చెల్లించెను. మసీదు నిండా జనులు నిండియుండుటచే దేవు ఒక మూలకు బోయి కూర్చుండెను. బాబా అతనిని పిలిచి తన దగ్గర శాంతముగ కూర్చొనుమనియెను. దేవు అట్లనే చేసెను. మధ్యాహ్న హారతి పిమ్మట భక్తులందరు పోయిన తరువాత దేవు, బాలకరాముని జూచి ఆతని పూర్వవృత్తాంతముతో పాటు బాబా యతని కేమేమి చెప్పెనో, ధ్యానము నెట్లు నేర్పిరో యని అడగగా బాలకరాముడు వివరములు చెప్పుటకు సిద్ధపడెను.

అంతలో బాబా చంద్రు అను కుష్టి రోగ భక్తుని బంపి, దేవును తీసికొని రమ్మనెను. దేవు బాబా వద్దకు పోగా ఎవరితో ఏమి మాట్లాడుచుంటివని బాబా అడిగెను. బాలకరాముని తో మాట్లాడుచుంటివనియు, బాబా కీర్తిని వి నుచుంటిననియు అతడు చెప్పెను. తిరిగి బాబా 25 రూపాయలు దక్షిణ అడిగెను.

వెంటనే దేవు సంతోషముతో దక్షిణ చెల్లించెను. అతనిని బాబా లోపలకు దీసికొనిపోయి స్తంభము వద్ద కూర్చుండి .. " నా గుడ్డ పేలికలను నాకు దెలియకుండ దొంగిలించితివేల?" అనెను.

దేవు తనకు ఆ గుడ్డపేలికల గూర్చి తెలియదనెను. బాబా అతనిని వెదకుమనెను. అతడు వెదకెను. కాని అచ్చట యేమియు దొరకలేదు. బాబా కోపగించి యిట్లనెను " ఇక్కడ యింకెవ్వరు లేరు. నీ వొక్కడవే దొంగవు. ముసలితనమునే వెంట్రుకలు పండినప్పటికి ఇచ్చటకు దొంగిలించుటకు వచ్చితివా?" అని కోపగించెను. బాబా మతి చెడిన వాని వలె తిట్టి కోపగించి చీవాట్లు పెట్టెను.

దేవు నిశ్శబ్దముగా కూర్చుండెను. దేవు తాను సటకా దెబ్బలు కూడా తినునేమో అనుకొనెను. ఒక గంట తరువాత బాబా అతనిని వాడాకు వెళ్ళుమనెను. దేవు అచ్చటికేగి జరిగినదంతయు జోగుకు, బాలకరామునకు తెలియజెసెను.

సాయంకాలమందరిని రమ్మని బాబా కబురు పంపెను. ముఖ్యముగా దేవును రమ్మనెను. " నా మాటలు వృద్ధుని బాధించి యుండవచ్చును గాని, అతడు దొంగిలించుటచే నేనట్లు పలుకవలసి వచ్చె" నని బాబా నుడివెను.

తిరిగి 12 రూపాయల దక్షిణ అడిగెను. దేవు దానిని వసూలు చేసి చెల్లించి సాష్టాంగ నమస్కారము చేసెను. బాబా ఇట్లనెను. "ప్రతినినిత్యము కొంచెమైనను క్రమము తప్పక చదువుము. నేను నీకు జల్తారు సెల్లా నిచ్చుటకు ఇచట కూర్చుని యున్నాను. ఇతరుల వద్దకు పోయి దొంగిలించెదవేల? నీకు దొంగతనమునకు అలవాటు పడవలెనని యున్నదా?"

బాబా మాటాలు విని దేవు సంతసించెను. బాబా తనను జ్ఞానేశ్వరిని ప్రారంభించుమని ఆజ్ఞాపించెననియు, తనకు కావలసినదేదో అది దొరికెననియు, అప్పటి నుండి తాను సులభముగా చదువగలననియు అనుకొనెను. తిరిగి బాబా పాదములకు సాష్టాంగ నమస్కారమొనర్చెను. తాను శరణు వేడెను. కనుక తన బిడ్డగా నెంచి, జ్ఞానేశ్వరి చదువుటలో తోడ్పడవలసినదని బాబా ను వేడుకొనెను. పేలికలు దొంగిలించుట అన గానేమో దేవు అప్పుడు గ్రహించెను. బాలకరాముని ప్రశ్నించుటయే గుడ్డపేలికలు దొంగిలించుట. బాబా కట్టి వైఖరి ఇష్టం లేదు. ఏ ప్రశ్నకైన సమాధానము ఇచ్చుటకు
తామే సిద్ధముగా నుండిరి.

ఇతరులను అడుగుట బాబా కు ఇష్టం లేదు. అందుచే నతనిని బాధించి చీకాకు పెట్టెను. అదియునుగాక ఇతరుల నడుగకుండ బాబానే సర్వము అడిగి తెలిసికొనవలయుననియు, ఇతరులను ప్రశ్నించుట నిష్ప్రయోజనమనియు చెప్పెను.

దేవు ఆ తిట్లను పువ్వులు, ఆశీర్వాదములుగా భావించి సంతుష్టితో ఇంటికి పోయెను. ఆ సంగతి అంతటితో సమాప్తి కాలేదు. చదువుమని ఆజ్ఞాపించి ఊరుకొనలేదు.

ఒక సంవత్సరము లోపుగా బాబా దేవు వద్దకు వెళ్ళి వాని అభివృద్ధిని కనుగొనెను. 1914 వ సంవత్సరము ఏప్రిల్ 2 వ తేదీ గురువారం ఉదయము బాబా స్వప్నములో సాక్షాత్కరించి పై అంతస్తులో కూర్చుండి, " జ్ఞానేశ్వరి బోధపడుచున్నదా, లేదా?" యని యడిగెను. "లేదు" అని దేవు జవాబిచ్చెను.

బాబా : ఇంకా యెప్పుడు తెలిసికొనెదవు?

దేవు : కండ్ల తడి పెట్టుకొని 'నీ కృపను వర్షింపనిదే పారాయణము చికాకుగానున్నది, బోధపడుట చాలా కష్టముగా నున్నది. నేను దీనిని నిశ్చయముగా చెప్పుచున్నాను' అనెను.

బాబా : చదువునప్పుడు , నీవు తొందరపడుచున్నావు. నా ముందర చదువుము. నా సమక్షమున చదువుము.

దేవు : ఏమి చదువవలెను?

బాబా : ఆధ్యాత్మ చదువుము.

పుస్తకము తీసికొని వచ్చుటకు దేవు వెళ్ళెను. అంతలో మెలకువ వచ్చి కండ్లను తెరిచెను. ఈ దృశ్యము జూచిన పిమ్మట దేవుకెంత ఆనందము, సంతోషము కలిగెనో చదువరులే గ్రహింతురుగాక?

ఓం నమో శ్రీ సాయి నాధాయ

శాంతి: శాంతి: శాంతి:

నలుబది ఒకటవ అధ్యాయము సంపూర్ణము

సాయిబాబా జీవిత చరిత్రము

నలుబదిరెండవ అధ్యాయము

తొలిపలుకులు

గత అధ్యాయములో చెప్పిన కథలు, బాబా కృపయను కాంతిచే ఐహిక జీవిత మందలి భయము నెటుల త్రోసివే యగలమే, మోక్షమునకు మార్గమునెట్లు తెలిసికొనగలమో మన కష్టములను సంతోషముగా నెట్లు మార్చగలమో చెప్పును. సద్గురుని పాదారవిందములను జ్ఞప్తి యందుంచుకొనినచో మన కష్టములు నశించును. మరణము దాని నైజమును కోల్పోవును. ఐహిక దు:ఖములు నశించును. ఎవరయితే తమ క్షేమమును కోరెదరో వారు శ్రీ సాయి లీలలను జాగ్రత్తగా వినవలెను. అది వారి మనస్సును పావనము చేయును.

ముందుగా సూచించుట

చదువరులింతవరకు బాబా జీవిత కథలను వింటిరి. ఇప్పుడు వారు మహా సమాధిని ఎట్లు పొందిరో వినెదరుగాక. 1918 సెప్టెంబరు 28వ తేదీన బాబాకు కొంచెము జ్వరము తగిలెను. జ్వరము రెండు మూడు దినములుండెను. కాని అటు తరువాత బాబా భోజనము మానెను. అందుచేత క్రమముగా బలహీనులైరి. 17వ రోజు అనగా 1918వ సంవత్సరము అక్టోబరు 15వ తేదీ మంగళవారము 2-30 గంటలకు బాబా భౌతిక శరీరము విడిచెను.

ఈ విషయమును రెండు సంవత్సరములకు ముందే బాబా సూచించెను. గాని, అది ఎవరికి బోధపడలేదు. అది ఇట్లు జరిగెను. విజయదశమి నాడు సాయంకాలము గ్రామములోని వారందరు సీమోల్లంఘున మొనర్చి తిరిగి వచ్చుచుండగా బాబా హఠాత్తుగా కోపోద్రిక్తులైరి.

సీమోల్లంఘున మనగా గ్రామపు సరిహద్దును దాటుట. బాబా తమ తలగుడ్డ, కఫనీ లంగోటీ తీసి వానిని చించి ముందున్న ధునిలోనికి విసిరివైచిరి. దీని మూలముగా ధుని యెక్కువగా మండజొచ్చెను. ఆ కాంతిలో బాబా వి ఎక్కిలి ప్రకాశించెను. బాబా అక్కడ దిగంబరుడై నిలిచి ఎర్రగా మండుచున్న కండ్లతో బిగ్గరగా అరచెను. " ఇప్పుడు సరిగా గమనించి నేను హిందువుడనో, మహమ్మదీయుడనో చెప్పుడు."

అచటనున్న ప్రతివాడు గడగడ వణికిపోయెను. బాబా వద్దకు పోవుటకెవ్వరును సాహసించలేకపోయిరి. కొంతసేపటికి భాగోజి శిందే (కుష్టు రోగభక్తుడు) ధైర్యముతో దగ్గరకుబోయి లంగోటను గట్టి యిట్లనెను. " బాబా సీమోల్లంఘనమునాడు ఇదంతయునేమి? "

"ఈ రోజు నా సీమో ల్లంఘనము " అనుచు బాబా సటకాతో నేలపై గొట్టెను.

బాబా రాత్రి 11 గంటల వరకు శాంతించ లేదు. ఆ రాత్రి చావడి ఉత్సవము జరుగునో లేదో యని అందరు సంశయించిరి. ఒక గంట తరువాత బాబా మామూలు స్థితికి వచ్చెను. ఎప్పటి వలె దుస్తులు వేసికొని చావడి ఉత్సవమునకు తయారయ్యెను. ఈ విధముగా బాబా తాము దసరానాడు సమాధి చెందుదుమని సూచించిరిగాని అది ఎవరికి అర్థముకాలెదు. దిగువ వివరించిన ప్రకారము బాబా మరియొక సూచన గూడచేసిరి.

రామచంద్ర, తాత్యాకోతే పాటీళ్ళ మరణము తప్పించుట

ఇది జరిగిన కొంతకాలము పిమ్మట రామచంద్ర పాటీలు తీవ్రముగా జబ్బు పడెను. అతడు చాల బాధపడెను. అన్ని ఔషధములు ఉపయోగించెనుగాని, అవి గుణమునివ్వలేదు. నిరాశ చెంది, చావుకు సిద్ధముగా నుండెను.

ఒకనాడు నడిరేయి బాబా అతని దిండువద్ద నిలిచెను. పాటీలు బాబా పాదములు పట్టుకొని " నేను నా జీవి తముపై ఆశలు వదులుకున్నాను. నేనెప్పుడు మరణించెదననో దయచేసి చెప్పుడు" అనెను. దాక్షిణ్యమూర్తి యగు బాబా "నీవాతురపడవద్దు, నీ చావు చీటి తీసివేసితిని. త్వరలో బాగుపడెదవు. కాని, తాత్యాకోతే పాటీలు గూర్చి సంశయించుచున్నాను. అతడు శక సంవత్సరం 1840 విజయదశమి నాడు (1918) మరణించుము. ఇది ఎవరికిని తెలియనీయకు; వానికి కూడా చెప్పవద్దు. చెప్పినచో మిక్కులి భయపడును" అనిరి.

రామచంద్ర దాదా జబ్బు కుదిరెను. కాని అతడు తాత్యా గూర్చి సంశయించుచుండెను. ఏలన బాబా మాటకు తిరుగులేదనియు కనుక రహస్యముగా నుంచెను. ఎవరికినీ తెలియనీయలేదు. కాని బాలాషింపికి మాత్రము చెప్పెను. రామచంద్ర పాటీలు, బాలాషింపుయు, ఈ ఇరువురు మాత్రమే తాత్యా గురించి భయపడుచుండిరి.

రామచంద్ర దాదా త్వరలో ప్రక్కనుండి లేచి నడవసాగెను. కాలము వేగముగా కదలిపోయెను. 1918 భాద్రపదము ముగిసెను. ఆశ్వయుజ మాసము సమీపించుచుండెను. బాబా మాట ప్రకారము తాత్యా జబ్బు పడెను. మంచము పట్టెను.

అందుచే బాబా దర్శనమునకై రాలేకుండెను. బాబా కూడా జ్వరములో నుండెను. తాత్యాకు బాబా యందు పూర్తి విశ్వాసముండెను. శ్రీహరిని పూర్తిగా నమ్మియుండెను. దైవమే వారి రక్షకుడు. తాత్యా రోగము అధికమయ్యెను. అతడు కదలలేకపోయెను, ఎల్లప్పుడు బాబానే స్మరించుచుడెను.

బాబా పరిస్థితి కూడా క్షీణించెను. విజయదశమి సమీపించుచుండెను. రామచంద్ర దాదాయు, బాలాషింపియు తాత్యా గూర్చి మిగుల భయపడిరి. వారి శరీరములు వణకజొచ్చెను. శరీరమంతయు చెమటలు బట్టెను.

బాబా నుడివిన ప్రకారము తాత్యా చావు దగ్గరకు వచ్చెననుకొనిరి. విజయదశమి రానే వచ్చెను. తాత్యా నాడి బల హీనమయ్యను. త్వరలో ప్రాణము విడుచునని యనుకొనిరి. ఇంతలో గొప్ప వింత జరిగెను. తాత్యా నిలచెను, అతని మరణము మార్చుకొన్నట్లు గనిపించెను.

బాబా తన ప్రాణమును తాత్యా కోసమర్పించెను. జనులనుకొనిరి. బాబా ఎందుకిట్లు చేసెనో బాబా కే తెలియును. వారి కృత్యములు అగోచరములు. ఇవ్విధముగా బాబా తన సమాధిని సూచించెను. తన పేరుకు బదులు తాత్యా పే ఎరు తెలిపెను.

ఆ మరుసటి ఉదయము అనగా అక్టోబరు 16వ తేదీన పండరీపురములో దాసగణుకు బాబా స్వప్నమున సాక్షాత్కరించి యిట్లనిరి. "మసీదు కూలిపోయినది. వర్తకులు నన్ను చాలా చీకాకు పెట్టిరి. కనుక ఆ స్థలమును వి

డిచి పెట్టినాను. ఈ సంగతి నీకు తెలియజేయుటకై వచ్చినాను. వెంటనే అక్కడకు పొమ్ము. నన్ను చాలినన్ని పుష్పములచే కప్పుము".

శిరిడీ నుంచి వచ్చిన ఉత్తరము వలన కూడా దాసగణుకి సంగతి దెలిసెను. అతడు వెంటనే శిష్యులతో శిరిడీకి చె రెను. భజనకీర్తన ప్రారంభించెను. బాబాను సమాధి చేయుటకు ముందురోజంతయు భగవన్నామ

స్మరణ చేసెను. భగవన్నామ స్మరణ చేయుచు ఒక చక్కని పువ్వుల హారమును స్వయముగా గ్రుచ్చి దానిని బాబా సమాధిపై వేసెను. బాబా పేరుతో అన్నదానము చేసెను.

లక్ష్మీబాయి శిందేకు దానము

దసరా లేదా విజయదశమి హిందువులకు గొప్ప శుభసమయము. ఈ దినమున బాబా సమాధి చెందుటకు నిశ్చయించుకొనుట మిగుల సవ్యముగా నున్నది. కొన్ని దినముల నుండి వారు వ్యాధిగ్రస్తులుగా నుండిరి.

లోపల మాత్రమునపూర్ణ చైతన్యులుగా నుండిరి. చివరి సమయమప్పుడు హఠాత్తుగా ఎవరి సహాయము లేకుండా, లేచి కూర్చుండి మంచి స్థితిలో నున్నట్లు గనపడిరి. అపాయ స్థితి దాటినదని బాబా కోలుకొనుచుండెనని యందరనుకొనిరి. తాము త్వరలో సమాధి చెందెదమని బాబా కు తెలియును. కాన, లక్ష్మీబాయి శిందేకు కొంత ద్రవ్యమును దానము చేయ నిశ్చయించుకొనిరి.

బాబా సర్వజీవవ్యాపి

ఈ లక్ష్మీబాయి శిందే ధనవంతురాలు, సుగుణవతి. రాత్రింబవళ్ళు ఆమె మసీదులో బాబా సేవ చేయుచుండెను. రాత్రి సమయమందు భక్త మహాళ్సాపతి, తాత్యా, లక్ష్మీబాయి శిందే తప్ప తదితరులెవ్వరు మసీదులో కాలు పెట్టుట కాజ్ఞ లేకుండెను.

ఒకనాడు సాయంకాలము బాబా మసీదులో తాత్యాతో కూర్చొనియుండగా లక్ష్మీబాయి శిందే వచ్చి బాబా కు నమస్కరించెను.

బాబా ఇట్లనెను "ఓ లక్ష్మీ! నాకు చాలా ఆకలి వేయుచున్నది".

వెంటనే ఆమె లేచి "కొంచెము సేపాగుము. నేను త్వరలో రొట్టెను దీసికొనివచ్చెదను" అని ప్రకారము ఆమె త్వరగా రొట్టె, కూర తీసికొని వచ్చి బాబా ముందు పెట్టెను. దానిని అందుకొని ఒక కుక్కకు వేసెను. లక్ష్మీబాయి ఇట్టడిగెను.

"ఇది ఏమి బాబా! నేను పరుగెత్తుకొని పోయి నా చేతులారా నీ కొరకు రొట్టెను చేసితిని. నీవు దానిని కొ ంచెమునైనను తినక కుక్కకు వేసితివి. అనవసరముగా నాకు శ్రమ కలుగజేసితివి."

అందుకు బాబా ఇట్లు సమాధానమిచ్చెను "అనవసరముగా విచారించెదవేల? కుక్క ఆకలి దీర్చుట నా ఆకలి దీర్చుట వంటిది. కుక్కకు కూడా ఆత్మ గలదు. ప్రాణుల వేరు కావచ్చును. కాని అందరి ఆకలి ఒకటియే. కొందరు మాట్లాడగలరు. కొందరు మూగవలె, మాట్లాడలేరు.

ఎవరయితే ఆకలితో నున్న వారికి భోజనము పెట్టెదరో వారు నాకు అన్నం పెట్టినట్లే. దీనినే గొప్ప నీతిగా ఎరుగుము. "

ఇది చాల చిన్న విషయముగాని, బాబా దాని వల్ల గొప్ప ఆధ్యాత్మిక సత్యమును బోధించి, ఇతరుల కెట్టి బాధయు కలుగకుండా నిత్యజీవితములో దానిని ఆచరణలో పెట్టుట ఎటులో చూపించెను. ఆనాటి నుండి లక్ష్మీబాయి రొట్టె పాలు భక్తి ప్రేమతో తినుచుండెడివాడు.

ఆమె బాబా భుక్త శేషమునే యెల్లప్పుడు తినుచుండెను. ఈ రొట్టె కథను విషయాంతరముగా భావించరాదు. దీనిని బట్టి బాబా సర్వ పుల యందు గలడని తెలిసికొనగలము. బాబా సర్వవ్యాపి, చావు పుట్టుకలు లేనివారు, అమరులు.

బాబా లక్ష్మీబాయి సేవలను జ్ఞప్తియందుంచుకొనిరి. ఆమెను మరచెదరెట్లు? బాబా తమ భౌతిక శరీరమును వి డుచునప్పుడు, తన జేబులో చేయి పెట్టి యొకసారి 5 రూపాయలు, యింకొకసారి 4 రూపాయలు మొత్తం 9 రూపాయలు తీసి లక్ష్మీబాయికి యిచ్చిరి. ఈ సంఖ్య 21 వ అధ్యాయములోని నవవిధ భక్తులను తెలియజేయును. లేదా ఇది సిమోల్లంఘున సమయమున నిచ్చు దక్షిణ

యనుకొనవచ్చును. లక్ష్మీబాయి శిందే ధనవంతురాలగుటచే నామెకు ధనమవసరము లేదు. కనుక బాబా ఆమెకు ముఖ్యముగా నవవిధ భక్తులను గూర్చి బోధించయుండవచ్చును. భాగవతము ఏకాదశస్కంధము దశమాధ్యాయములో ఆరవ శ్లోకమున పూర్వార్ధమున 5, ఉత్తరార్ధమున 4 విధముల భక్తి చెప్పబడియున్నది. బాబా యీ ప్రకారముగ మొదట 5, తదుపరి 4 మొత్తము 9 రూపాయలు యిచ్చెను. ఒక తొమ్మిదే కాక తొమ్మిదికి ఎన్నో రెట్ల రూపాయలు లక్ష్మీబాయి చేతిమీదుగా వ్యయమయినవి. కాని బాబా యిచ్చిన ఈ తొమ్మిది రూపాయలనామె యెన్నటికి మరువదు.

మిక్కిలి జాగరుకత మరియు పూర్ణ చైతన్యము కలిగియుండు బాబా యవసాన కాలమందు కూడ తగిన జాగ్రత్త పడెను. తన భక్తులపై గల ప్రేమానురాగాల యందు తగుల్కొనకుండునట్లు , వారందరిని లేచిపొమ్మనెను. కాకాసాహెబు దీక్షిత్, బాపు సాహెబు బుట్టీ మొదలగు వారు మసీదునందు ఆందోళనతో బాబా ను గనిపెట్టుకొని యుండిరి. కాని బాబా వారిని వాడకు బోయి భోజనము చేసి రమ్మనెను. వారు బాబా ను విడువలేకుండిరి. బాబా మాటను జవదాటలేకుండిరి. మనస్సునందు యిష్టము లేనప్పటికి వారు పోలేక పోలేక మసీదు విడిచిపోయిరి. బాబా స్థితి యపాయకరముగ నుండెనని వారికి దెలియును. కనుక వారు బాబా ను మరువకుండిరి. వాడు భో జనము కూర్చిండిరే కాని వారి మనసు ఎక్కడనో బాబా పై నుండెను. వారు భోజనము పూర్తి చేయకమునుపే బాబా తమ భౌతిక శరీరమును విడిచెనని వార్త వచ్చెను.

భోజనములను విడిచి యందరు మసీదుకు పరుగెత్తిరి. లక్ష్మీబాయి తొడపై బాబా వ్రాలి యుండెను. వారు నేలపై గాని తమ గద్దెపైగాని పడలేదు. తమ స్థలములో ప్రశాంతముగా గూర్చుండి ఏదో దానము చేయుచు శరీరము విడిచిరి. యోగులు శరీరము ధరించి యేదో పనిమీద భూలోకమునకు వత్తురు. అది నెరవేరిన పిమ్మట వారెంత నెమ్మదిగాను సులభముగాను అవతరించిరో యంత శాంతముగా వెళ్ళెదరు.

ఓం నమో శ్రీ సాయి నాధాయ

శాంతి: శాంతి: శాంతి:

నలుబది రెండవ అధ్యాయము

సంపూర్ణము.

సాయిబాబా జీవిత చరిత్రము

43, 44 అధ్యాయములు

43 మరియు 44 అధ్యాయములు కూడా బాబా శరీర త్యాగము చేసిన కథనే వర్ణించునవి కనుక వాటినొక చోట చెప్పుట జరిగినది.

ముందుగా సన్నాహము

హిందువులలో నెవరైన మరణించుటకు సిద్ధముగా నున్నప్పుడు, మత గ్రంథములు చదివి వినిపించుట సాధారణాచారము. ఏలన ప్రపంచ విషయముల నుండి అతని మనస్సును మరలించి భగవద్విషయములందు లీనమొనర్చినచో నతడు మరణమును సహజముగను సులభముగాను పొందును. పరీక్షిన్మహారాజు బ్రాహ్మణ ఋషి బాలునిచే శపింపబడి, వారము రోజులలో చనిపోవుటకు సిద్ధముగ నున్నప్పుడు గొప్పయోగి యగు శకుడు భాగవత పురాణమును ఆ వారములో బోధించెను.

ఈ అభ్యాసము ఇప్పటికిని అలవాటులో నున్నది. చనిపోవుటకు సిద్ధముగా నున్నవారికి గీతా, భాగవతము మొదలగు గ్రంథములు చదివి వినిపించెదరు. కాని బాబా యితరులకు ఆదర్శముగా నుండుటకు ఈ అలవాటును పాటించిరి.

త్వరలోనే దేహత్యాగము చేయుచున్నానని తెలియగనే వారు వజేయను నాతని బిలిచి రామ విజయమగు గ్రంథమును పారాయణ చేయుమనిరి. అతడు వారములో గ్రంథమునొకసారి పఠించెను. తిరిగి దానిని చదువుమని బాబా యాజ్ఞాపింపగా అతడు రాత్రింబవళ్ళు చదివి దానిని మూడు దినములలో రెండవ పారాయణము పూర్తిచేసెను.

ఈ విధముగా 11 దినములు గడిచెను. అతడు తిరిగి 3 రోజులు చదివి అలసిపోయెను. బాబా అతనికి సెలవిచ్చి పొమ్మనెను. బాబా నెమ్మదిగా నుండి ఆత్మానుసంధానములో మునిగి చివరి క్షణమునకయి ఎదురు చూచుచుండిరి.

రెండు మూడు దినముల ముందునుండి బాబా గ్రామము బయటకు పోవుట, బిక్షాటనము చేయుట మొదలగునవి మాని మసీదులో కూర్చుండిరి. చివరివరకు బాబా చైతన్యముతో నుండి, అందరిని ధైర్యముగా నుండునని సలహానిచ్చిరి. ఎవరెప్పుడు పోయెదరో ఎవరికీ తెలియనీయలేదు. ప్రతిదినము నానాసాహెబు దీక్షితు, శ్రీమాన్ బుట్టీయు వారితో కలిసి మసీదులో భోజనము చేయుచుడెడివారు.

ఆనాడు (అక్టోబరు 15వ తారీఖు) హారతి పిమ్మట వారిని వారివారి బసలకు బోయి భోజనము చేయుమనెను. అయినను కొంత మంది లక్ష్మీబాయి శిందే, భాగోజి శిందే, భాయాజి, లక్ష్మన్ బాలాషింపి, నానాసాహెబు నిమోర్కర్ యక్కడనే యుండిరి.

దిగువ మెట్ల మీద శ్యామా కూర్చుని యుండెను. లక్ష్మీబాయి శిందేకు 9 రూపాయలను దానము చేసిన పిమ్మట, బాబా తనకాస్థలము (మసీదు) బాగులేదనియు, అందుచేత తనను రాతితో కట్టిన బుట్టీ మేడలోనికి దీసికొని పోయిన నచట బాగుగా నుండుననియు చెప్పెను.

ఈ తుదిపలుకులాడుచు బాబా బాయాజీ శరీరముపై ఒరిగి ప్రాణములు విడిచెను. బాగోజి దీనిని కనిపెట్టెను. దిగువ కూర్చునియున్న నానాసాహేబు నిమోర్కర్ కు ఈ సంగతి చెప్పెను. నానాసాహెబు నీళ్ళు తెచ్చి బాబా నోటిలో పోసెను. అవి బయటకు వచ్చెను.

అతడు బిగ్గరగా ఓ దేవా! యని యరచెను. అంతలో బాబా కండ్లు తెరచి మెల్లగా 'ఆహా' యనెను. బాబా తన భౌతిక శరీరమును విడిచిపెట్టెనని తేలిపోయెను.

బాబా సమాధి చెందెనను సంగతి శిరిడీ గ్రామములో కార్చిచ్చువలె వ్యాపించెను. ప్రజలందరు స్త్రీలు, పురుషులు, బిడ్డలు మసీదుకు పోయి ఏడ్వసాగిరి. కొందరు బిగ్గరగా ఏడ్చిరి. కొందరు వీధులలో ఏడ్చుచుండిరి. కొందరు తెలివి తప్పి పడిరి. అందరి కండ్ల నుండి నీళ్ళు కాలువ వలె పారుచుండెను. అందరును విచారగ్రస్తులయిరి.

కొందరు సాయిబాబా చెప్పిన మాటలు జ్ఞాపకము చేసికొన మొదలిడిరి. మునుముందు ఎనిమిదేండ్ల బాలునిగా ప్రత్యక్షమయ్యెదనని బాబా తమ భక్తులతో చెప్పిరని ఒకరనిరి. ఇవి యోగీశ్వరుని వాక్కులు కనుక నెవ్వరును సందేహింప నక్కరలేదు. ఏలన కృష్ణావతారములో శ్రీ మహావిష్ణువీకార్యమే యొనర్చెను. సుందర శరీరముతో, ఆయుధములు గల చతుర్భుజములతో శ్రీ కృష్ణుడు దేవకీ దేవికి కారాగారము ఎనిమిదేండ్ల బాలుడుగానె ప్రత్యక్షమయ్యెను.

ఆ యవతారము (సాయిబాబా) భక్తుల నుద్ధరించుటకై వచ్చినది. కనుక సంశయింప కారణమే మున్నది? యోగుల జాడలగమ్యగోచరములు. సాయిబాబాకు తమ భక్తులతోడి సంబంధ మీ యొక్క జన్మ తోడిదే కాదు, అది కడచిన డెబ్బది జన్మల సంబంధము.

ఇట్టి ప్రేమ బంధములు కల్గించిన యా మహారాజు (సాయిబాబా) ఎచటికో పర్యటనకై పోయినట్లనిపించుట వలన వారు శీఘ్రముగానే తిరిగి వత్తురను దృఢ విశ్వాసము భక్తులకు గలదు.

బాబా శరీరమునెట్లు సమాధిచేయవలెనను విషయము గొప్ప సమస్య యాయెను. కొందరు మహమ్మదీయులు బాబా శరీరమును ఆరు బయట సమాధి చేయవలెనని చెప్పిరి.

కాని రామచంద్ర పాటీలు అను గ్రామ మునసబు గ్రామములోని వారందరికి నిశ్చితమైన దృఢ కంఠస్వరముతో "వి ం యాలోచన మాకసమ్మతము. బాబా శరీరము రాతి వాడాలో పెట్టవలసినదే " యనిరి.

బుధవారముదయము గ్రామములోని జ్యోతిష్కుడును, శ్యామాకు మేనమామయగు లక్ష్మణ్ మామ జోషికి బాబా స్వప్నములో గాన్పించి, చేయిపట్టిలాగి యిట్లనెను. "త్వరగా లెమ్ము. బాపుసాహేబు నేను మరణించిననుకొ

నుచున్నాడు. అందుచే నతడు రాడు. నీవు పూజచేసి, కాకడ హారతిని యిమ్ము."

లక్ష్మణ మామ సనాతనాచార పరాయణుడయిన బ్రాహ్మణుడు. ప్రతి రోజు ఉదయము బాబా ను పూజించిన పిమ్మటనే తక్కిన దేవతలను పూజించుచుండెడివాడు. అతనికి బాబా యందు పూర్ణ భక్తి విశ్వాసములుండెను.

ఈ దృశ్యమును చూడగనే పూజా ద్రవ్యముల పళ్ళెమును చేత ధరించి మౌల్వీలు ఆటంక పరచుచున్నను పూజను హారతిని చేసి పోయెను. మిట్టమధ్యాహ్నము బాపు సాహెబు జోగ్ పూజా ద్రవ్యములతో నందరితో మామూలుగా వచ్చి మధ్యాహ్న హారతిని నెరవేర్చెను.

బాబా తుది పలుకులు గౌరవించి ప్రజలు వారి శరీరము వాడాలో నుంచ నిశ్చయిచి అచటి మధ్య భాగమును త్రవ్వట ప్రారంభించిరి. మంగళవారము సాయంకాలము రాహాతా నుండి సబ్ ఇన్‌స్పెక్టర్ వచ్చెను. ఇతరులు తక్కిన స్థలము నుండి వచ్చిరి. అందరు దానిని ఆమోదించిరి.

ఆ మరుసటి ఉదయము అమీర్ భాయి బొంబాయి నుండి వచ్చెను. కోపర్‌గాం నుండి మామలతదారు వచ్చెను. ప్రజలు భిన్నాభిప్రాయములతో నున్నట్లు తోచెను. కొందరు బాబా శరీరమును బయటనే సమాధి చేయవలెనని పట్టుబట్టిరి.

కనుక, మామలతదారు ఎన్నిక ద్వారా నిశ్చయించవలెననెను. వాడా నుపయోగించుటకు రెండు రెట్ల కంటె ఎక్కువ వోట్లు వచ్చెను. అయినప్పటికీ జిల్లా కలెక్టరుతో సంప్రదించవలెనని అతడనెను. కనుక నానా

సాహెబు దీక్షిత్ అహమద్‌నగర్ పోవుటకు సిద్ధపడెను. ఈ లోపల బాబా ప్రేరణ వల్ల రెండవ పార్టీ యొక్క మనసు మారెను. అందరు ఏకగ్రీవముగా బాబా ను వాడాలో సమాధి చేయుటకంగీకరించిరి.

బుధవారము సాయంకాలము బాబా శరీరమును ఉత్సవముతో వాడాకు దీసికొనిపోయిరి. మురళీధర్ కొరకు కట్టిన చోట శాస్త్రోక్తముగా సమాధి చేసిరి. యధార్థముగా బాబా యే మురళీధరుడు. వాడా దేవాలయమయ్యెను. అది యొక పూజా మందిరమాయెను. అనేక మంది భక్తులచ్చటకు బోయి శాంతి సౌఖ్యములు పొందుచున్నారు.

ఉత్తర క్రియలు బాలా సాహెబుభాటె, ఉపాసనీ బాబా నెరవేర్చిరి. ఉపాసనీ బాబా బాబా కు గొప్ప భక్తుడు.

ఈ సందర్భములో నొక విషయము గమనించవలెను. ప్రొఫెసరు నార్కే కథనము ప్రకారం బాబా

శరీరము 36 గంటల గాలి సోకినప్పటికీ అది బిగిసిపోలేదు. అవయవములన్నియు సాగుచుండెను. వారి కఫనీ చింపకుండా సులభముగా దీయగలిగిరి.

ఇటుకరాయి విరుగుట

బాబా భౌతిక శరీరము విడుచుటకు కొన్ని దినముల ముందు ఒక దుశ్శకున మయ్యెను. మసీదులో ఒక పాత

యిటుక యుండెను. బాబా దానిపై చేయివేసి ఆనుకొని కూర్చుండువారు. రాత్రులందు దానిపై ఆనుకొని ఆసనస్థులగుచుండిరి. అనేక సంవత్సరములిట్లు గడచెను.

ఒక నాడు బాబా మసీదులో లేనప్పుడు, ఒక బాలుడు మసీదును శుభ్రపరచుచు, దానిని చేతితో పట్టుకొని యుండగా అది చేతి నుండి జారి క్రింద పడి రెండు ముక్కలయిపోయెను. ఈ సంగతి బాబా కు తెలియగనే వారు మిగుల చింతించి యిట్లని ఏడ్చిరి.

"ఇటుక కాదు, నా జీవితమునందు నాకెంత ప్రేమయో, దాని యందు నాకంత ప్రేమ. ఈ రోజు అది నన్ను వి డచినది."

ఎవరైన ఒక ప్రశ్న అడుగవచ్చును."బాబా నిర్జీవియగు ఇటుక కోసమింత విచారపడనేల?"

అందులకు హేమాండ్‌పంతు ఇట్లు సమాధానమిచ్చెను. "యోగులు వారు ప్రజలతో కలసి మనలునప్పుడు ప్రజలవలె నటింతురు. వారు మనవలె బాహ్యమునకు నవ్వెదరు, ఆడెదరు, ఏడ్చెదరు. కాని లోపల వారు శుద్ధ చైతన్యులయి వారి కర్తవ్య విధుల నెరుగుదురు".

72 గంటల సమాధి

ఇటుక విరుగుటకు 32 సంవత్సరములకు పూర్వమందు అనగా 1886 వ సంవత్సరములో బాబా సీమోల్లంఘనము చేయ ప్రయత్నించెను. ఒక మార్గశిర పౌర్ణమినాడు బాబా ఉబ్బసము వ్యాధితో మిక్కిలి బాధపడుచుండెను.

దానిని తప్పించుకొనుటకై బాబా తన ప్రాణమును పైకి దీసికొని పోయి సమాధిలో నుంచవలెననుకొని, భక్త మహాళ్సాపతితో నిట్లనిరి "నా శరీరమును మూడు రోజుల వరకు కాపాడుము. నేను తిరిగి వచ్చినట్లయిన సరే, లె నియెడల నా శరీరము నెదురుగానున్న ఖాళీ స్థలములో పాతిపెట్టి గుర్తుగా రెండు జెండాలను పాతుము" అని స్థలమును జూపిరి.

ఇట్లనుచు రాత్రి 10 గంటలకు బాబా క్రింద కూలెను. వారి ఊపిరి నిలిచిపోయెను. వారి నాడి కూడా ఆడకుండెను. శరీరములో నుండి ప్రాణము పోయినట్లుండెను. ఊరివారందరచట చేరి న్యాయ విచారణ చేసి బాబా చూపిన స్థలములో సమాధి చేయుటకు నిశ్చయించిరి.

కాని మహాళ్సాపతి యడ్డగించెను. తన తొడపై బాబా శరీరము నుంచుకొని మూడు రోజులట్లే కాపాడుచు కూర్చుండెను. 3 దినముల పిమ్మట తెల్లవారు ఝామున 3గంటలకు బాబా శరీరములో ప్రాణమున్నట్లు గనిపించెను. ఊపిరి నారంభించెను. కడుపు కదలెను. కండ్లు తెరచెను. కాళ్ళు చేతులు సాగదీయుచు బాబా లె చెను.

దీనిని బట్టి చదువరులాలోచించిన విషయమేమన బాబా 3 మూరల శరీరమా లేక లోపలున్న యాత్మయా?

పంచ భూతాత్మకమగు శరీరము నాశనమగును. శరీరం శాశ్వతముగాని, లోనున్న ఆత్మ పరమ సత్యము, అమరము, శాశ్వతము. ఈ శుద్ధ సత్తాయే బ్రహ్మము. అదియే పంచేంద్రియములను మనస్సును స్వాధీనమందుచుకొనునది, పరిపాలించునది. అదియే సాయి. అదియే ఈ జగత్తు నందు గల వస్తువులన్నిటి యందు వ్యాపించియున్నది.

అది లేని స్థలము లేదు. అది తాను సంకల్పించుకొనిన కార్యమును నెరవేర్చుటకు భౌతిక శరీరము వహించెను. దానిని నెరవేర్చిన పిమ్మట, శరీరమును విడిచెను. సాయి ఎల్లప్పుడు ఉండువారు. అట్లనే పూర్వము గాణ్గాపురములో వెలసిన దత్తదేవుని అవతారమగు శ్రీ నరసింహ సరస్వతియు, వారు సమాధి చెందుట బాహ్యమునకే గాని, సమస్త చేతనా చేతనములందు గూడా నుండి వానిని నియమించువారును. పరిపాలించు వారును వారే.

ఈ విషయము ఇప్పటికిని సర్వస్య శరణాగతి చేసిన వారికిని మనస్ఫూర్తిగా భక్తితో పూజించువారికిని అనుభవనీయమయిన సంగతి.

ప్రస్తుతం బాబా రూపము చూడ వీలులేనప్పటికిని, మనము శిరిడీ కి వెళ్ళినచో, వారి జీవిత మెత్తు పటము మ సీదులో నున్నది. దీనిని శ్యామారావు జయకర్ యను గొప్ప చిత్రకారుడును బాబా భక్తుడును వ్రాసి యున్నాడు.

భావుకుడు భక్తుడునైన ప్రేక్షకునికి ఈ పటము ఈ నాటికిని బాబాను భౌతిక శరీరము లేనప్పటికి వారక్కడనే కాక ప్రతి చోటున నివసించుచు పూర్వము వలె తానే తమ భక్తులకు మేలు చేయుచున్నారు. బాబా వంటి యోగులు ఎన్నడు మరణించరు. వారు మానవులవలె గనిపించ నను నిజముగా వారే దైవము.

బాపు సాహెబు జోగ్‌గారి సన్యాసము

జోగు సన్యాసము పుచ్చుకొనిన కథతో హేమాండ్‌పంతు ఈ అధ్యాయమును ముగించుచున్నాడు. సఖరాం హరి, వురఫ్ బాపు సాహెబు జోగ్ పునా నివాసియగు సుప్రసిద్ధ వార్కిరి విష్ణు బువ జోగ్‌గారికి మామ. *1909*వ సంవత్సరమున సర్కారు ఉద్యోగము నుండి విరమించిన తరువాత (P.W.D.Supervisor) భార్యతో శిరిడీకి వచ్చి నివసించుచుండెను.

వారికి సంతానము లేకుండెను. భార్యభర్తలు బాబాను ప్రేమించి, బాబా సేవయందే కాలమంతయు గడుపుచుండిరి. మేఘశ్యాముడు చనిపోయిన పిమ్మట, బాపుసాహెబు జోగ్ మసీదులోను, చావడిలోను కూడా బాబా మహా సమాధి పొందువరకు హారతి ఇచ్చుచుండెను.

అదియునుగాక ప్రతిరోజు సాఠేవాడలో జ్ఞానేశ్వరియు, ఏకనాథ భాగవతమును చదివి, వినవచ్చిన వారందరికి బో ధించుచుండెను. అనేక సంవత్సరములు సేవ చేసిన పిమ్మట జోగ్, బాబాతో "నేనిన్నాళ్ళు నీ సేవ చేసితిని, నా మనస్సు ఇంకను శాంతము కాలేదు.

యోగుల్తో సహవాసము చేసినను నేను బాగు కాకుండుటకు కారణమేమి? ఎపుడు కటాక్షించెదవు?" అనెను. ఆ ప్రార్థన విని, బాబా "కొద్ది కాలములో నీ దుష్కర్మల ఫలితము నశించును. నీ పాప పుణ్యములు భస్మమగును. ఎప్పుడు నీవభిమానమును పోగొట్టుకొని, మోహమును, రుచిని, జయించెదవో ఆటంకములన్నింటిని కడచెదవో, హృదయపూర్వకముగ భగవంతుని సేవించుచు సన్యాసము పుచ్చుకొనెదవో అప్పుడు నీవు ధన్యుడవయ్యెదవు" అనిరి.

కొద్ది కాలము పిమ్మట బాబా పలుకులు నిజమాయెను. అతని భార్య చనిపోయెను. అతనికికొక అభిమాన వె ందియు లేకుండుటచే నతడు స్వేఛ్ఛాపరుడై సన్యాసమును గ్రహించ తన జీవిత పరమావధిని పొందెను.

అమృత తుల్యమగు బాబా పలుకులు

దయాదాక్షిణమూర్తియగు సాయిబాబా పెక్కు సారులు మసీదులో ఈ దిగువ మధుర వాక్యములు పలికిరి. "ఎవరయితే నన్ను ఎక్కువగా ప్రేమించెదరో వారు ఎల్లప్పుడు నన్ను దర్శించెదరు. నేను లేక ఈ జగత్తంతయు వానికి శూన్యము, నా కథలు తప్ప మరేమియు చెప్పుడు సదా నన్ను ధ్యానము చేయును. నా నామమునె ల్లప్పుడు జపించుచుండును.

ఎవరైతే సర్వస్యశరణాగతి చేసి, నన్నే ధానింతురో వారికి నేను ఋణ గ్రస్థుడను, వారికి మోక్షమునిచ్చి వారి ఋణము దీర్చుకొనెదను. ఎవరికయితే నన్నే చింతించుచు నా గూర్చియే దీక్షతో నుందురో, ఎవరయితె నాకర్పించనిదే ఏమియు తినరో అట్టి వారిపై నేను ఆధారపడియుందును. కనుక నీవు గర్వము అహంకారము లె శమైనా లేకుండా, నీ హృదయములో నన్ను సర్వ శరణాగతి వేడవలెను."

నేననగా నెవరు?

నేను అనగా నెవ్వరో సాయిబాబా ఎన్నోసార్లు బోధించెను.

వారిట్లనిరి." నన్ను వెదకుటకు నీవు దూరముగాని మరెచ్చటికిగాని పోనక్కరలేదు. నీ నామము నీ ఆకారము వి డిచినచో నీలోనేగాక అన్ని జీవులలోను, చైతన్యము లేదా అంతరాత్మయని ఒకటి వుండును. అదే నేను. దీనిని నీవు గ్రహించి, నీలోనేగాక అన్నిటిలోను నన్ను చూడుము. దీనిని నీవభ్యసించిచో, సర్వవ్యాపకమనుభవించి నాలో ఐక్యము పొందెదవు".

హేమాండ్‌పంతు చదువరులకు ప్రేమతో నమస్కరించి వేడుకొనదేమనగా వారు వినయ విధేయలతో దైవమును, భక్తులను ప్రేమింతురు గక!

బాబా పెక్కుసారులు " ఎవరయితే ఇతరులను నిందించుదురో వారు నన్ను హింసించిన వారగుదురు. ఎవరయితె బాధలనుభవించెదరో, ఓర్పుకొనెదరో వారు నాకు ప్రీతి వారగుదురు. ఎవరయితే బాధలననుభవించెదరో, ఓర్పుకొందురో వారు నాకు ప్రీతి కూర్పెదరు" అని చెప్పితిరి గదా!

బాబా సర్వవస్తు జీవ సముదాయంలో నైక్యమై వున్నారు.

భక్తులకు నాలుగు ప్రక్కల నిలిచి సహాయ పడెదరు. సర్వజీవులను ప్రేమించుట తప్ప వారు మరేమియు కోరరు. ఇట్టి శుభమయిన పరిశుభ్రమైన అమృతము వారి పెదవులనుండి స్రవించుచుండెను.

ఓం నమో శ్రీ సాయి నాధాయ

శాంతి: శాంతి: శాంతి:

43, 44 అధ్యాయములు సంపూర్ణము.